# ప్రజాశక్తి

సోమవారం 2 సెప్టెంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

## లంక గ్రామాలకు
# పొంచి ఉన్న ముప్పు..!

- పెసర్లంక అరవింద్ వారధి వద్ద కృష్ణానదికి గండి
- పొలాల్లోకి ప్రవహిస్తున్న వరద నీరు
- భయం గుప్పెట్లో గ్రామాలు..
- పరిశీలించిన ఎంపీ కృష్ణప్రసాద్, కలెక్టర్, ఎస్పీ..

గండి పడడంతో పొలాల్లోకి ప్రవహిస్తున్న వరద నీరు

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

**ప్రజాశక్తి -కొల్లూరు, బాపట్ల జిల్లా**

భారీవర్షాల నేపథ్యంలో ప్రకాశం బ్యారేజీ నుండి సముద్రంలోకి 8.4 లక్షలు క్యూసెక్కుల నీరు వదలడంతో పెసర్లంక అరవింద్ వారధి వద్ద కృష్ణానదికి గండి పడింది. వరద నీరంతా చేరడంతో సమీప పొలాలన్నీ మునిగిపోయాయి. పోతర్లంక, కొల్లూరు, ఇతర లంక గ్రామాలకు చెందిన రహదారులు నీటమునిగి పోవడంతో రాకపోకలు స్తంభించాయి. కట్ట తెగిన కారణంగా కొల్లూరు మండల పరిధిలోని కష్ణానది పరివాహక ప్రాంతాలైన పెసర్లంక, గాజులలంక, ఆవులవారిపాలెం, పోతర్లంక, తురకపాలెం, తిప్పలకట్ట, జువ్వలపాలెం గ్రామాలు ముంపునకు గురయ్యాయి. వరద నీరు పెరిగితే లంక గ్రామాల్లో పొలాలన్నీ మునిగిపోతాయి. సోమవారం నాటికి 10 లక్షల క్యూసెక్కుల వరద నీరు పెరిగే అవకాశం ఉండడంతో అధికారులు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. భారీవర్షాల కారణంగా వరద ▶ 2లో

### సముద్రంలో తప్పిపోయిన
## మత్స్యకారుల ఆచూకీ లభ్యం

- విశాఖ తీరం బోట్లో చిక్కుకున్న వైనం
- మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే ఏలూరి
- మంత్రుల ఆదేశాలతో కదిలిన సెంట్రల్ కమాండ్
- ఎట్టకేలకు జాలర్లు ఉన్న ప్రదేశం గుర్తింపు..

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

జీవనోపాధి కోసం సముద్రంలో చేపల వేటకు వెళ్లి తప్పిపోయిన చిన్నగంజాం మత్స్యకారుల ఆచూకీ లభ్యమైంది. చెన్నై నుంచి విశాఖపట్నం సముద్రతీరంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు భారీవర్షాల నేపథ్యంలో గత నాలుగు రోజులుగా ఎలాంటి సమాచారం లేదు. ఈ విషయాన్ని స్థానిక కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఏలూరి సాంబ శివరావు దష్టికి తీసుకొచ్చారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఏలూరి విషయాన్ని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోంమంత్రి వంగలపూడి అనితకు వివరించారు. దీంతో మంత్రులు ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. వెంటనే గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. మత్స్యకారుల బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... చిన్న గంజాం మండలం, మోటుపల్లి పంచాయతీ రుద్రమంబాపురం గ్రామానికి చెందిన మత్స్యకారులు కొండూరి రాముడు, బసన్నగారి జయరాజు, కాటంగారి బాబురావు, ఆవల మునియ్యతో పాటు మరో ఆరుగురు వ్యక్తులు జీవనపాధి నిమిత్తం ఆగస్టు 23న ▶ 2లో

## నేడు పాఠశాలలకు సెలవు

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

జిల్లాలో కురిసిన భారీవర్షాల నేపథ్యంలో ఈ నెల రెండున సోమవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, కళాశాలలకు సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ ఏ.తమీమ్ ఆన్సారియా ఓ ప్రకటనలో తెలిపారు.

**మీకోసం కార్యక్రమం రద్దు**

భారీ వర్షాల దష్ట్యా ఈ నెల 2న జిల్లావ్యాప్తంగా 'మీకోసం' కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు ప్రకాశం, బాపట్ల కలెక్టర్లు ఏ.తమీమ్ అన్సారియా, వెంకటమురళి ఒక ప్రకటనలో తెలిపారు.

ముగ్గురు చిన్నారులను బలిగొన్న కుంట ఇదే..

## ఎస్.కొత్తపల్లిలో విషాదం

- నీటి కుంటలో పడి ముగ్గురు చిన్నారులు మృతి

5లో

## 'దాచూరి' వైద్యశిబిరానికి విశేష స్పందన

6లో

## లంక గ్రామాలకు పొంచి ఉన్న ముప్పు

(మొదటిపేజీ తరువాయి)

ముంపునకు గురైన కృష్ణానది పరివాహక ప్రాంతాల లంక గ్రామాలలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్, జిల్లా కలెక్టర్ జె వెంకటమురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను పరిశీలించారు. ఎంపీ మాట్లాడుతూ వరద ముంపు బాధితులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

## మత్స్యకారుల ఆచూకీ లభ్యం

(మొదటిపేజీ తరువాయి)

చెన్నై నుంచి విశాఖపట్నంకు శ్రీ మహాలక్ష్మి ఐరన్ బోటులో చేపల వేటకు వెళ్లారు. అయితే గత నాలుగు రోజులుగా వారి ఆచూకీ లభించలేదు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా భారీ వర్షాల నేపథ్యంలో మత్స్యకార కుటుంబాలు ఆందోళన చెందాయి. మత్స్యకారుల ఫోన్లు కలవకపోవడంతో సదరు విషయమై బోటు యజమానిని సంప్రదించారు. విశాఖపట్నం సముద్రపు తీరానికి 150 కి.మీ. దూరంలో బోటు మరమ్మతులకు గురైనట్లు తెలిసిందని ఆయన వివరించారు. దీంతో బోటు సముద్రంలో చిక్కుకుందని నిర్ధారణకు వచ్చారు. ఈ విషయాన్ని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే ఏలూరి రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి దృష్టికి తీసుకెళ్లారు. వారిని రక్షించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి స్పందించిన మంత్రులు ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. మంత్రుల ఆదేశాలతో వెంటనే సెంట్రల్ కమాండ్ అప్రమత్తమైంది. రక్షించేందుకు రంగంలోకి దిగిన కమాండ్ కంట్రోల్, కోస్ట్ గార్డ్స్ విశాఖ సముద్రతీరంలో గాలింపు చేపట్టారు. రెవెన్యూ యంత్రాంగం కూడా రక్షణ దిశగా చర్యలు చేపట్టింది.

**ఆచూకీ లభ్యం..**

విశాఖ సముద్ర తీరంలో కోస్ట్ గార్డ్స్ గాలింపులో బోటు ఆచూకీ లభ్యమైనట్లు రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు. విశాఖ తీరానికి 150 నుంచి 200 కిలోమీటర్ల దూరంలో బోటు ఉన్నట్లు గుర్తించారు. బోట్ డ్రైవర్‌తో కోస్ట్ గార్డ్స్ మాట్లాడారు. వారికి అవసరమైన ఆహారం ఉందా.? లేదా.? అడిగి తెలుసుకున్నారు. సముద్రం ఒడ్డుకు చేర్చేందుకు అవసరమైన ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. మత్స్యకారులను రక్షించేందుకు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోంమంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జిల్లా కలెక్టర్, విశాఖ రెవెన్యూ అధికారులు, కోస్ట్ గార్డ్స్, కమాండ్ కంట్రోల్‌తో ప్రతిక్షణం సంప్రదింపులు జరుపుతున్నారు. గంటగంటకూ వారి క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకుంటున్నారు. సముద్రంలో చిక్కుకున్న వారిని క్షేమంగా బయటకు తీసుకొచ్చేలా అన్ని ఏర్పాట్లూ చేస్తున్నారు.

**మత్స్యకార కుటుంబాల్లో ఆనందం...**

చేపల వేటపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ఆ కుటుంబాలు సముద్రంలో బోటు చిక్కుకుందనే వార్తతో ఆందోళన చెందాయి. విశాఖ సముద్ర తీరంలో చిక్కుకున్న వారిని కాపాడటం ఎలాగో తెలియక కలత చెందారు. ఎమ్మెల్యే ఏలూరిని సంప్రదించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి మంత్రుల ద్వారా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. బోటు ఆచూకీ లభ్యం కావడం, బోటులో మత్స్యకారులు క్షేమంగా ఉన్నారని సమాచారంతో మత్స్యకార కుటుంబాల్లో ఆనందం వెల్లి విరిసింది. దీంతో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, హోంమంత్రి అనిత, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, కలెక్టర్ వెంకటమురళి, జిల్లా రెవెన్యూ యంత్రాంగానికి మత్స్యకార కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపాయి.

## గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరి

**ప్రజాశక్తి-దర్శి**

ఈ నెల 7వ తేదీన జరిగే వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ ఎం మురళి ఆదివారం తెలిపారు. రాష్ట్ర పోలీస్‌శాఖ ఆదేశాల మేరకు వినాయక చవితి సందర్భంగా మండపాల ఏర్పాటు, గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసేవారు ముందుగా పోలీసులను సంప్రదించి అనుమతులు తీసుకోవాలని కోరారు. పట్టణంలో గానీ, గ్రామాల్లో గాని అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

# వృత్తి వ్యాపారం.. ప్రవృత్తి సమాజ సేవ

### ప్రజల కోసం సొంత నిధులు వెచ్చిస్తున్న పారిశ్రామికవేత్త శ్యామల కాశిరెడ్డి

**ప్రజాశక్తి-వెలిగండ్ల**

వృత్తి రీత్యా అతనొక ప్రముఖ వ్యాపారవేత్త. ప్రవృత్తి రీత్యా సేవాగుణం కలిగిన వ్యక్తి. వృత్తిని, ప్రవృత్తిని మిళితం చేసుకొని తాను సంపాదించిన మొత్తంలో కొంతమేర ప్రజాసేవకు ఖర్చుపెడుతున్నారు. తద్వారా ప్రజలతో మమేకమవుతున్నారు. వెలిగండ్ల మండలం వెదుళ్లచెరువు గ్రామానికి చెందిన శ్యామల కాశిరెడ్డి 25 ఏళ్ల క్రితం ముంబాయికి వెళ్లి శ్రీ సాయి ఎంటర్‌ప్రైజెస్ పేరున కేబుల్ కన్‌స్ట్రక్షన్ పనులు నిర్వహిస్తున్నారు. తన గ్రామానికి చెందిన 30 కుటుంబాలను తరలించి తన సంస్థలో ఉపాధి కల్పించారు. ఒక మారుమూల గ్రామంలో జన్మించిన తాను సంపాదించిన దాంట్లో పదిమందికి సహకారం ఇవ్వాలనే ఉన్నత ఆశయం, ఉత్తమ ధ్యేయంతో జన్మనిచ్చిన తల్లిదండ్రుల స్ఫూర్తితో తండ్రి శ్యామల వెంకటరెడ్డి పేరున ఓ ఫౌండేషన్ స్థాపించి తద్వారా ఎన్నో సామాజికపరమైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ మానవతావాదంతో ముందుకు వెళుతున్నారు. వెలిగండ్ల కస్తూరిబా పాఠశాల, వెలుగు కార్యాలయం, సచివాలయం వెలిగండ్ల గ్రామానికి కిలోమీటర్ దూరంలో ఉన్నాయి. అక్కడ పనిచేసే ఉపాధ్యాయులు, విద్యార్థినులు, ఉద్యోగస్తులు రోడ్డు దగ్గరకి వచ్చి బస్సు ఎక్కాలి. కానీ అక్కడ బస్సు ఎక్కాలంటే చెట్టు నీడ కూడా లేదు ఎండకు ఎండి వానకు తడిసి నానా అవస్థలు పడుతున్నారు. అది గమనించిన కాశిరెడ్డి తన సొంత నిధులు రూ.2 లక్షలతో బస్ షెల్టర్ ఏర్పాటు చేశారు. బస్ షెల్టర్ ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. గతంలో కూడా కస్తూరిబా పాఠశాలకు రక్షిత నీటి పథకంతో పైపులైను, ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. ప్రత్యేకంగా తన తండ్రిశ్యామల వెంకటరెడ్డి ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ స్థాయిలో టాలెంట్ టెస్టులు నిర్వహించి ప్రతిభావంతులైన విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నారు. ఇటీవల కాలంలో వెలిగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గోడలపై జాతీయ నాయకుల ఫొటోలు చిత్రీకరించేందుకు రూ.30 వేల ఆర్థిక సహాయం, డయాస్ ముందు విద్యార్థులు కూర్చునేందుకు రేకుల షెడ్డుకు సహాయం అందించారు. అంతేకాకుండా తన స్వగ్రామమైన వెదుళ్లచెరువులోని ఎస్సీ కాలనీలో తాగునీటి బోరు ఏర్పాటు చేశారు. సిఎస్ పురం మండలం వెంగనగుంట గ్రామం, కనిగిరి పట్టణం, వెలిగండ్లలో వేసవికాలంలో ట్యాంకర్ల ద్వారా ఇంటింటికీ నీటిని సరాఫరా చేయించారు. ప్రతి సంవత్సరం చలివేంద్రాలు నిర్వహిస్తున్నారు. వెలిగండ్లలో కాశినాయన ఆశ్రమ అభివృద్ధికి కృషి చేశారు. పేదలకు తమవంతు సహకారం అందిస్తూ స్థానిక రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ తరపున చురుగ్గా పనిచేస్తున్నారు. శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డికి సన్నిహితంగా మసలుతూ అభివృద్ధి పనుల్లో ముందుంటున్నారు. సేవ చేయాలనే సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చు అంటారాయన.

'కస్తూరిబా' వద్ద ప్రారంభానికి సిద్ధంగా ఉన్న బస్సు షెల్టర్ (ఇన్‌సెట్‌లో) శ్యామల కాశిరెడ్డి

## బుచ్చనపాలెంలో వైద్యశిబిరం

**ప్రజాశక్తి-పొదిలి**

పొదిలి మండలంలోని బుచ్చనపాలెం గ్రామంలో సీజనల్ వ్యాధులు, జ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుధ్య పనులు నిర్వహించారు. వైద్యసిబ్బంది ఇంటింటికీ తిరిగి జ్వరాలు, లార్వాపై సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కన్వీనర్ కాశిరెడ్డి, టిడిపి నాయకులు మల్లెల సూరయ్య, గురజాల నవీన్, ఎంఎల్‌హెచ్‌పి సుప్రజ, ఏఎన్ఎంలు విజయ, రాణి, ఆశాలు పి సుజాత, నాగమణి, ఎం సుజాత తదితరులు ఉన్నారు.

### ఉన్నత విద్యా రంగానికి..

## తారావాణి సేవలు అభినందనీయం: ఆర్‌జెడి

**ప్రజాశక్తి-పొదిలి**

తారవాణి దంపతులను సన్మానిస్తున్న ఆర్‌జెడి

ఉన్నత విద్యా రంగానికి తారావాణి సేవలు ప్రశంసనీయమని ఇంటర్మీడియట్ బోర్డు ఆర్‌జెడి వివి సుబ్బారావు అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పని చేసిన చెరుకూరి తారవాణి ఉద్యోగ విరమణ మహోత్సవం సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయురాలిగా, కళాశాల స్థాయిలో మంచి అధ్యాపకురాలిగా ప్రిన్సిపాల్‌గా ఆమె రాణించారని ప్రశంసించారు. కుటుంబ బాధ్యత కంటే ముందు తన పాఠశాల, కళాశాల బాధ్యతల్లో ప్రథమ స్థానంలో నిలిచి ఆమె ఎటువంటి సమస్యలనైనా అవలీలగా అధిగమిస్తూ చిరునవ్వుతో పలకరించే తారవాణి వేలాది మంది విద్యార్థులకు సొంత తల్లిలా ఆప్యాయతానురాగాలతో, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని విద్యాదానం చేశారని కొనియాడారు. విశ్రాంత ఆర్ఐఓ పి మనోహర్‌బాబు మాట్లాడుతూ కళాశాలలో ఎన్ని సమస్యలు ఉన్నా మంచి మనస్తత్వం గల అధ్యాపకురాలు తారవాణి అని అన్నారు. కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను, అధ్యాపకులను కళాశాల స్థాయిలో సమన్వయం చేసుకుని క్రమశిక్షణతో నడిపించే ఒక మంచి ప్రిన్సిపాల్‌గా ఆమె విశేష సేవలు అందించారని కొనియాడారు. పొదిలి జూనియర్ కళాశాల అభివృద్ధి కోసం ఈ సందర్భంగా ఆయన ఒక లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. కళాశాల పూర్వ విద్యార్థి టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మాట్లాడుతూ తాము చదువుకున్న కళాశాలలో ప్రిన్సిపాల్‌గా బాధ్యత వహించిన ఆమె గత 37 సంవత్సరాలుగా టీచరుగా, లెక్చరర్‌గా, ప్రిన్సిపాల్‌గా తన సేవలను అందించారన్నారు. అనంతరం చెరుకూరి తారవాణి, భరణి ఈశ్వరయ్య దంపతులను పలువురు ప్రముఖులు, కళాశాల అధ్యాపకులు, బంధుమిత్రులు ఘనంగా సత్కరించారు. సభా పరిచయకర్తగా కళాశాల అధ్యాపకులు ఎల్ పద్మారావు వ్యవరించగా కె వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ సి రామలక్ష్మి, ప్రకాశం, నెల్లూరు జిల్లాల ప్రిన్సిపాల్ అసోసియేషన్ అధ్యక్షులు కేపీ రంగనాయకులు, ఎస్‌కె సికిందర్, తాళ్లూరు, దర్శి, కనిగిరి కళాశాల ప్రిన్సిపాల్ కే ఆంజనేయులు, ఎస్‌వి సుబ్బారావు, పి రమణారెడ్డి, స్థానిక హబీబుల్లా బ్యాచ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ ఎం కరీముల్లాబేగ్, మాజీ ఉపసర్పంచ్ జిలాని, వెంకటేశ్వరరావు, పుర ప్రముఖులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## దర్శిలో యుటిఎఫ్ నిరసన

**ప్రజాశక్తి-దర్శి**

నిరసన తెలుపుతున్న యుటిఎఫ్ నాయకులు

స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట యుటిఎఫ్ దర్శి డివిజన్ ఆధ్వర్యంలో సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ వద్దు అని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 2025 తేదీ లోపు యూనిఫైడ్ పెన్షన్ స్కీములోకి ప్రతి ఒక్క ఉద్యోగి తప్పకుండా చేరాలని ప్రకటించడం ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి డివిజన్ కార్యదర్శి డి వెంకటరెడ్డి, దర్శి మండల అధ్యక్షులు మీనిగ శ్రీను, ప్రధాన కార్యదర్శి పి ఖాసిం, సహాధ్యక్షులు ఎ రామారావు, కోశాధికారి కె రామారావు, దొనకొండ మండల అధ్యక్షులు ఎం వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ రోశయ్య, ముండ్లమూరు మాజీ అధ్యక్షులు ఎస్ తిరుపతిరెడ్డి, కార్యదర్శి దేవవరపు శ్రీనివాసులు, జిల్లా కౌన్సిలర్ టి చెంచయ్య, సీనియర్ సంఘ నాయకులు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదే డిమాండ్‌పై ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో కూడా తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాకా జనార్దన్‌రెడ్డి, కెవిజి కీర్తి, శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, ఐదు మండలాల నాయకులు పాల్గొన్నారు.

**మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఓ.ఎస్. 491/2021**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మార్కాపురం రిప్రజెంటెడ్ బై ఇట్స్, చీఫ్ మేనేజర్ ...వాది

**వర్సెస్**

పెల్లూరి మాలకొండయ్య చనిపోయినందున ఇతని వారసులు పెల్లూరి పద్మ వగైరా ... ప్రతివాదులు

**టు,**
**1వ ప్రతివాది:**
పెల్లూరి పద్మ, భర్త: లేట్ మాలకొండయ్య
**2వ ప్రతివాది:**
పెల్లూరి మల్లికార్జునరావు,
తండ్రి: లేట్ మాలకొండయ్య
ఇద్దరి నివాసం: డోర్ నెం: 37-1-417, ఐసిడిఎస్ ప్రాజెక్టు దగ్గర, రామ్ నగర్, మూడవ లైన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

ఈ నెంబరు వాది దావా ప్లైయింట్ పరిహారం రాబట్టుకొను నిమిత్తం దాఖలు చేసినందున సదరు దావాలో మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు 03-09-2024వ తేదీకి వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

**(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**

వాయిదా: 03-09-2024

**పురాణం సుబ్రహ్మణ్యం,**
**బి.ఎస్.సి., బి.ఎల్.**
**వాది తరపు అడ్వకేట్,**
**మార్కాపురం.**

**మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఐ.ఎ. 250/2023 ఓ.ఎస్. 234/2019**

ఆంధ్రాబ్యాంకు, మార్కాపురం రిప్రజెంటెడ్ బై ఇట్స్, బ్యాంకు మేనేజర్ ...పిటీషనరు/వాది

**వర్సెస్**

వేణు మోటార్స్, రిప్రజెంటెడ్ బై ఇట్స్, ప్రొ॥ తిప్పిరెడ్డి వేణుగోపాలరెడ్డి వగైరా ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

**టు,**
1) వేణు మోటార్స్, రిప్రజెంటెడ్ బై ఇట్స్,
ప్రొ॥ తిప్పిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, తండ్రి: వెంకటరెడ్డి,
2) తిప్పిరెడ్డి లక్ష్మి సునందాదేవి,
భర్త: వేణుగోపాల్‌రెడ్డి,
ఇద్దరి నివాసం: విద్యానగర్, జార్జి ఫార్మశి కాలేజి వెనుక, 1వ వార్డు, మార్కాపురం, ప్రకాశం జిల్లా.

ఈ నెంబరు పిటీషనరు ఈ దావాలో పాలించిన డిస్మిసల్ ఆర్డర్‌ను రద్దు చేసి దావాను తిరిగి ఫైలులోనికి తీసుకొనవలసినదిగా కోరుతూ ఈ పిటీషన్‌ను దాఖలు చేసినందున ఇందులో మీ ఆక్షేపణలు తెలుపుకొనుటకు 10-09-2024వ తేదీకి వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

**(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)**

వాయిదా: 10-09-2024

**పురాణం సుబ్రహ్మణ్యం,**
**బి.ఎస్.సి., బి.ఎల్.**
**పిటీషనర్ తరపు అడ్వకేట్,**
**మార్కాపురం.**

ప్రజాశక్తి 3
సోమవారం 2 సెప్టెంబరు 2024

### పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా
## నేడు రక్తదాన శిబిరం

నున్నా బాలసుబ్రమణ్యం

**ప్రజాశక్తి - మద్దిపాడు**

స్థానిక జనసేన కార్యాలయం వద్ద సోమవారం పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు, దీనిని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని జనసేన మండల అధ్య క్షుడు నున్నా బాలసుబ్రమణ్యం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రిమ్స్ హాస్పటల్ సౌజన్యంతో మద్దిపాడులోని జనసేన కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం మొదలవుతుందని పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

## 18 మంది జూదరులు అరెస్టు
### రూ.57,850 నగదు స్వాధీనం

**ప్రజాశక్తి-పొదిలి**

పొదిలి మండలంలోని కొనకనమిట్ల అడ్డరోడ్డు వద్ద ఆదివారం పేకాట శిబిరంపై స్థానిక పోలీసులు మెరుపు దాడి చేసి 18 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ వేమన తెలిపారు. వీరి నుంచి రూ.57,850 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను సోమవారం కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు.

**బేస్తవారిపేట:** బేస్తవారి పేట పట్టణంలో పేకాట స్థావరంపై ఎస్సై రవీంద్రారెడ్డి ఆదివారం దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.4,310 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు ఎస్సై తెలిపారు. దాడుల్లో ఎస్ఐతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌లో బ్యాటరీ, డీజిల్ చోరీ

**ప్రజాశక్తి-సంతనూతలపాడు**

మండలంలోని చంద్రపాలెం అంబేద్కర్ నగర్‌లో శనివారం అర్ధరాత్రి ఇంటి ముందు నిలిపిన ట్రాక్టర్‌లో బ్యాటరీని, డీజిల్‌ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు ట్రాక్టర్ యజమాని అయినంపూడి వెంకటరావు సంతనూతలపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం అర్ధరాత్రి ట్రాక్టర్ కేసింగ్‌ను పగులగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారని, ఆదివారం ఉదయాన్నే గుర్తించినట్లు ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

వ్యక్తి మృతదేహం

**ప్రజాశక్తి-పొదిలి**

పొదిలిలోని ఒంగోలు రోడ్డులో కాటూరి వారి పాలెం దగ్గర పెట్రోల్ బంక్ సమీపంలో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను మోటార్ సైకిల్ ఢీకొట్టిన సంఘటనలో ఒక యువకుడు మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతుడి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### స్కాలర్‌షిప్ కోసం
## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

బలిజ పేద మెరిట్ విద్యార్థుల నుంచి స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు పసుపులేటి జనార్ధర్ తెలిపారు. రాయల అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్, గుంటూరు తులసి సీడ్స్ అధినేత శ్రీ తులసి రామచంద్ర ప్రభు సహకారంతో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, టిటిడి మరియు ఇంజనీరింగ్, ఎంబీబీఎస్, పీజీ, బీఈడీ తదితర కోర్సులు చదువుతున్న విద్యార్థులు, గతంలో స్కాలర్‌షిప్ తీసుకున్న వారు దరఖాస్తు ఫారంలు తీసుకొని కావలసిన సర్టిఫికెట్లు జతపరచి సెప్టెంబరు 10వ తేదీలోపు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు చెన్నంశెట్టి శ్రీనివాస్, కామిని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# స్వగ్రామానికి శివన్నారాయణ మృతదేహం

- ఆర్మేనియాలో 20 రోజుల క్రితం మృతి
- ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో తరలింపు
- నివాళులర్పించిన గూడూరి ఎరిక్షన్‌బాబు

నివాళులర్పిస్తున్న గూడూరి ఎరిక్షన్ బాబు

**ప్రజాశక్తి-పెద్దదోర్నాల**

రిపబ్లిక్ ఆఫ్ ఆర్మేనియాలో ఆగస్టు 10న మృతి చెందిన ఒంటేరు శివన్నారాయణ మృతదేహం స్వగ్రామమైన హనసాబాద్‌కు తీసుకొచ్చారు. శివన్నారాయణ ఆర్మేనియాలో మృతి చెందగా ఆయన తల్లిదండ్రులు టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబును కలిసి తమ గోడును వెళ్ళబోసుకున్నారు. ఎరిక్షన్ బాబు వెంటనే సీఎంవో ఆఫీస్ అధికారులతో మాట్లాడి భౌతికకాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ సహకారంతో ఆదివారం స్వగ్రామమైన హసనాబాద్‌కు తీసుకువచ్చారు. ఆదివారం ఎరిక్షన్ బాబు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ శివన్నాయణ భౌతికాయాన్ని స్వగహానికి తీసుకొచ్చేందుకు సహాయ పడిన ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి, నాయకులు మాబు, వీరారెడ్డి, సుధాకర్‌రెడ్డి, శేషాద్రి, చంటి, శేఖర్, జనసేన మండల కన్వీనర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

# 4న పాలిషింగ్ యూనిట్ యజమానుల సమావేశం

గంగా ఎక్స్‌పోర్ట్స్ యూనిట్‌ను పరిశీలిస్తున్న యూనియన్ నాయకులు

**ప్రజాశక్తి-చీమకుర్తి**

ఈనెల 4న జరిగే గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల యజమానుల సంఘాల సంయుక్త సమావేశాన్ని జయప్రదం చేయాలని చీమకుర్తి ఏరియా గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల యజమానుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కాట్రగడ్డ రమణయ్య, నూకల సురేంద్ర కుమార్, గౌరవాధ్యక్షులు గోగినేని నాగయ్య, ఎస్‌కె అహమ్మద్ బాషాలు కోరారు. ఆదివారం పాలిషింగ్ యూనిట్లను యూనియన్ బృందం పరిశీలించింది. స్థానిక గంగా ఎక్స్‌పోర్ట్స్ యూనిట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ గ్రానైట్ పాలిషింగ్ యూనిట్లు సంక్షోభం దిశగా ఉన్నాయన్నారు. పరిశ్రమ సంక్షోభం నుంచి గట్టెక్కే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. చీమకుర్తి, ఆర్‌ఎల్‌పురం, బూదవాడ, ఏలూరురోడ్డు ప్రాంతాల యూనియన్ల నాయకులు, యజమానులు సంయుక్తంగా నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందన్నారు. బడా యూనిట్ యజమానులు, బయ్యర్ల ఆధిపత్యం వలన చిన్న పరిశ్రమల యజమానులు చాలా నష్టపోయారన్నారు. చిన్న పరిశ్రమలను కాపాడుకోకపోతే, వాటి మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదముందన్నారు. యూనియన్లు సంయుక్తంగా తీసుకునే నిర్ణయాలకు ప్రతి యజమాని కట్టుబడి ఉండాలన్నారు. ఈ నెల 4న రామతీర్థంలోని విటిసిలో జరిగే యూనియన్ల సంయుక్త సమావేశంలో యజమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు ఎస్‌కె అప్‌సాలేహా, ఎస్‌కె షరీఫ్, గొల్లపూడి కోటేశ్వరరావు, రామకృష్ణ, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# 7న శానంపూడిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

శానంపూడి గ్రామంలో ఈనెల 7వ తేదీన నిర్వహించనున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. ఆదివారం ఈ మేరకు శానంపూడి గ్రామంలో గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విగ్రహావిష్కరణకు మంత్రి స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దామచర్ల సత్య, ప్రజా గాయకుడు రేంజర్ల రాజేష్, ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్, డాక్టర్ కె.జగదీష్ హాజరవుతారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులగర కష్ణయ్య, దగ్గుమాటి రామకష్ణ, పంతగాని నరసింహారావు, రాంబాబు, కొండయ్య, శ్రీను, కూతల భాస్కర్, మీడసల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళకు రక్తదానం

రక్తదానం చేస్తున్న దృశ్యం

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

యర్రగొండపాలెం మండలంలోని కాశికుంట గ్రామానికి చెందిన దేవాసూత్ విజయభాయి అనే యువతి పురిటినొప్పులతో బాధపడుతూ యర్రగొండపాలెం పట్టణంలోని తిరుమల నర్సింగ్ హోమ్‌లో కాన్పు కోసం చేరింది. ఆమెకు సిజేరియన్ ఆపరేషన్ చేయాల్సి వచ్చింది. ఆమె శరీరంలో రక్తం తక్కువగా ఉండడంతో రక్తం అవసమైంది. దీంతో విజయభాయి బంధువులు ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ షేక్ ఇస్మాయిల్‌కు విషయం తెలియజేయగా సొసైటీ సభ్యుడైన షేక్ మహమ్మద్ రఫి చేత రక్తం దానం చేయించారు. తల్లి, బిడ్డ ప్రాణాలు కాపాడారు. ఈ కార్యక్రమంలో ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ షేక్ ఇస్మాయిల్, వనపర్తి అచ్చిబాబు, ముడవత్ రమణ సింగ్ నాయక్, సొసైటీ సభ్యులు సయ్యద్ ముక్తియార్, షేక్ చోటు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వృద్ధురాలు మృతి

**ప్రజాశక్తి - మద్దిపాడు**

విద్యుత్ షాక్‌కు గురై వృద్ధురాలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వీరగంధం రఘురామయ్య తల్లి వీరగంధం అంజమ్మ (72) ఇంటిలోని నీటి బోరు మోటారు స్విచ్ ఆన్ చేసి మోటార్ వద్ద వాలు తిప్పే క్రమంలో కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ నివాళులర్పించారు. ఈయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు, తుమ్మల సుధాకర్, పోకూరి శ్రీను, పారం నరసింహారావు, తుమటి శ్రీధర్, తుమ్మల హరిబాబు, తెళ్ళ సుబ్బారావు, అంకమ్మరావు, అడ్డాల రవి, మండవ గోపి చంద్, దేవబత్తిన ప్రసాద్ తదితరులు ఉన్నారు.

ఆలయంలో పరిశీలిస్తున్న పోలీసులు

## దేవస్థానంలో చోరీ
### 18 కిలోల వెండి వస్తువులు అపహరణ

**ప్రజాశక్తి - నాగులుప్పలపాడు**

మండలంలోని నిడమానూరులో సాయిబాబా దేవస్థానంలో దొంగలు పడి 18 కిలోల వెండి వస్తువులు అపహరించిన సంఘటన శనివారం అర్ధరాత్రి జరిగింది. స్థానికుల సమాచారం మేరకు.. శనివారం రాత్రి తాళాలు పగలగొట్టి వెండి సింహాసనం దోచుకెళ్లారు. దొంగలు కారులో వచ్చినట్లు ఆనవాలు కనిపిస్తున్నాయి. దొంగలు లోనికి ప్రవేశించిన తరువాత సీసీ కెమెరా ఫుటేజ్ బాక్సు వైర్లు కత్తిరించి వాటిని కూడా తీసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. దొంగతనానికి ఉపయోగించిన గడ్డపారను అక్కడ వదిలి వెళ్ళారు. సమాచారం అందుకున్న వెంటనే రూరల్ సిఐ శ్రీకాంత్, ఎస్ఐ శ్రీకాంత్ బాబు సంఘటనా స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. సంఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దొంగలను త్వరలో పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

## దేవాలయంలో హుండీ చోరీ

**ప్రజాశక్తి- రాచర్ల**

రాచర్ల మండలం సోమిదేవిపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి గుడిలోని హుండీ దోపిడీకి గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. శనివారం రాత్రి గుడిలోని హుండీని దొంగలు గ్రామం పక్కన గల పొలాల్లోకి తీసుకెళ్లి పగులగొట్టి అందులోని నగదు దోచుకుని, హుండీని పొలాల్లోకి పడేసి వెళ్లినట్లు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దేవాలయాల్లో తరుచుగా దొంగతనాలు జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న మద్యం బాటిళ్లు

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

**ప్రజాశక్తి - బేస్తవారిపేట**

మండలంలోని చెట్టిచెర్ల సమీపంలో అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను బేస్తవారిపేట ఎస్సై రవీంద్రరెడ్డి ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 210 క్వార్టర్ల మద్యం సీసాలు, 12 బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆనందబాబు పర్యటన

వరద పరిస్థితిని పరిశీలిస్తున్న ఎంఎల్ఎ నక్క ఆనందబాబు

**ప్రజాశక్తి - వేమూరు**

కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను, కొల్లూరు దగ్గర గల అరవింద్ వారధి దగ్గర వరద ప్రభావిత ప్రాంతాలను మాజీ మంత్రి, శాసన సభ్యులు నక్కా ఆనందబాబు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజ్ నుంచి 8 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీరు ప్రవహిస్తూ ఉండటంతో కొల్లూరు, భట్టిప్రోలు మండలంలోని లంక గ్రామాల్లో పర్యటించారు. లంక గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు రావాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. శానిటైజేషన్, రేషన్ సకాలంలో ఇవ్వాలని సూచించారు. ఈ రాత్రికి 10లక్షల క్యూసెక్కుల వరకు వరద పెరిగే అవకాశం ఉన్నందున లంక గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులకు సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పార్టీ శ్రేణులు కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా క్యాడర్ ప్రజలకు అందుబాటులో ఉండాలని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా చూడాలని సూచించారు. ఆయన వెంట వివిధ శాఖల అధికారులు, నాయకులు ఉన్నారు.

**కొల్లూరు :** ప్రకాశం బ్యారేజీ నుండి సముద్రంలోకి 7లక్షలు క్యూసెక్కుల నీరు వదలడం వలన మండలంలోని ముంపుకు గురయ్యే కృష్ణా నది పరివాహ ప్రాంతాలైన పెసర్లంక, గాజుల లంక, ఆవులవారిపాలెం, పోతర్లంక, తురకపాలెం, తిప్పలకట్ట, జువ్వలపాలెం గ్రామాల్లో శాసన సభ్యులు నక్క ఆనంద బాబు ఆదివారం పర్యటించారు. తుఫాను వరద వలన గ్రామాల్లో ఎదురయ్యే ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. శానిటైజేషన్, రేషన్ సకాలంలో అందించాలని అనినారు. రాత్రికి 10లక్షల క్యూసెక్కుల వరద పెరిగే అవకాశం ఉన్నందున గ్రామాల్లో ప్రజలను పునరావస్తు కేంద్రాలకు తరలించాలని చెప్పారు. ఈ సందర్భంగా తోకలవానిపాలెం సర్పంచి టి కృష్ణమోహన్ మాట్లాడుతూ వరద గ్రామాల్లో కొస్తే మంచినీటి సమస్య ఎదురవుతుందని చెప్పారు. అందువలన ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేయాల్సి వస్తుందని ఎంఎల్ఎ దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో తెలుగుదేశం అధ్యక్షులు మైనేని మురళీకృష్ణ, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కనకాల మధుసూదన్ ప్రసాద్, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

కొల్లూరు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఆనందబాబు

బాధితులతో మాట్లాడుతున్న ఎంపీ టీ కృష్ణ ప్రసాద్

## సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలి

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

కృష్ణా నదికి వరద ఉధృతి పెరగనున్న దృష్ట్యా లంక గ్రామాల ప్రజలు అధికారులు ఏర్పాటు చసిన సురక్షిత ప్రాంతాలకు తరలి రవాలని ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ సూచించారు. మండలంలోని చింతమోటు, పెదలంక, పెసర్లంక గ్రామాల్లో ఆయన ఆదివారం పర్యటించారు. ప్రజలతో మాట్లాడారు. అమావాస్య కావడంతో సముద్రం నిండుగా పోటుతో ఉంటుందని, కృష్ణా నదికి విడుదలైన వరద నీరు పూర్తిస్థాయిలో సముద్రానికి వెళ్లే పరిస్థితి ఉండదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని లంక గ్రామాలు నీట మునిగే ప్రమాదం ఉన్నందున తప్పనిసరిగా బయటికి తరలిరావాలని కోరారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నష్టం జరగకముందే అధికారుల సూచన ప్రకారం ప్రజలు నడుచుకోవాలని కోరారు. వెల్లటూరు, భట్టిప్రోలు జెడ్పి ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన శిబిరాలను ఆయన స్వయంగా పరిశీలించారు. శిబిరాలకు తరలివచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా వైద్యులను అందుబాటులో ఉంచాలన్నారు. ఈపాటికే సీజనల్ వ్యాధులు సంక్రమించి జ్వరాల బారిన పడిన ప్రజలను శిబిరానికి తరలిస్తున్న దృష్ట్యా వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట ఉమ్మడి గుంటూరు జిల్లా జడ్పీ సీఈఒ వసంతరాయుడు, రేపల్లె, బాపట్ల ఆర్డీఒలు హెల షారోన్, రవీంద్రబాబు, తహశీల్దారు శ్రీనివాసరావు, ఎంపిడిఒ గుమ్మా చంద్రశేఖర్ ఉన్నారు.

పోలీసు సిబ్బందికి సూచనలిస్తున్న ఎఎస్పి విఠలేశ్వర్

## లోతట్టు ప్రాంతాల్లో పోలీసుల భద్రత

**ప్రజాశక్తి - రేపల్లె**

రేపల్లె, పెనుమూడి ఘాటు లోతట్టు ప్రాంతాల్లో అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ ఆదివారం ఉదయం పర్యటించారు. భారీ వర్షాలు కురిసే సమయంలో ఎవరూ నదులు, వాగులు దాటడం వంటి తప్పిదాలు చేయొద్దని చెప్పారు. ప్రతినిత్యం పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్న కాలువలు, వాగులు, నదుల పరిసర ప్రాంతాల్లో, కల్వర్టులపై వరద నీరు ప్రవహిస్తున్న ప్రదేశాల్లో, లోతట్టు ప్రాంతాల్లోని పరిస్థితులను ఎప్పటికప్పుడు సేకరించుకోవాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాద స్థాయిలో నీరు ప్రవహిస్తున్న కల్వర్టులు, వాగులపై వాహన రాకపోకలు బంద్ చేసే ఏర్పాట్లు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. లోతట్టు ప్రాంతాల్లో వరద ముంపుకు గురవడానికి అవకాశం ఉన్న ప్రదేశాల్లో నివాసం ఉండే ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లాలన్నారు. దూరప్రాంత ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. పోలీసులు, అధికారులు అందబాటులో ఉంటారని తెలిపారు. పోలీసులు, అధికారుల హెచ్చరికలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని చెప్పారు. తక్షణ సహాయం కొరకు డయల్ 100, 112, స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోఆరు. ఆయన వెంట రేపల్లె సీఐ, అడవులదీవి, చందోలు ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

# సాగర్ కాలువకు గండి

- నీట మునిగిన పొలాలు
- మిరపన్నారు నెట్లోకి చేరిన నీరు
- ట్రాక్టర్లతో నీటిని తొలగిస్తున్న రైతులు
- రెస్టారెంట్ ఆవరణలోకి సైతం సాగర్‌నీరు

**ప్రజాశక్తి - ఇంకొల్లు**

స్థానిక పొలిమేర ఆంజనేయ స్వామి సమీపంలో సాగర్ కాల్వకు గండిపడి నీరు పొలాలలోకి ఉధృతంగా ప్రవహిస్తుంది. శనివారం అర్ధరాత్రి గండి పడి ఉంటుందని ఆ ప్రాంత రైతులు అంటున్నారు. ఆ ప్రాంతంలో భూముల్లో వేసిన పైర్లు కొంచెం తక్కువగా ఉండటంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రధానంగా బంతిపూల తోట, పత్తి చేలు, పశుగ్రాసం కోసం వేసిన జొన్న చేలు నీట మునిగాయి. రావిచెట్టు డొంకకు తూర్పు వైపు వున్న శ్రీరామమిరప నారు పెంపకం నెట్ వద్దకు నీరు చేరింది. దీంతో ఆ నెట్ నిర్వాహకుడు వంకాయలపాటి శేషయ్య మూడు ట్రాక్టర్లను అమర్చి నెట్‌లోని మిరపనారు దెబ్బతినకుండా నీటిని తోడి బయటకు పంపించేపిస్తున్నాడు. పావులూరు రోడ్డులోని రావి చెట్టుకు పడమర వైపునున్న రెస్టారెంట్ ఆవరణలోకి నీరు చేరింది. రెస్టారెంట్ నిర్వాహకుడు పెంటేల నాగేశ్వరరావు నీటిని బయటకు పంప్ చేసే పని చేపట్టాడు. కానీ వరద ప్రవాహం తగ్గకుండా ఉధృతం అవుతుంది. రోటరీ వాటర్ ప్లాంట్ చెరువు కలుగుకు అడ్డడం వేయడం మరో కారణం. గత కొన్ని రోజులుగా వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ఆ సైడ్ నీరు చెరువులోకి పోకుండా అలుగుకు అడ్డం వేశారని రైతులు ఆరోపిస్తున్నారు. కలుగు అడ్డం వేయకుంటే ప్రమాదం కొంచెం తగ్గేదని అంటున్నారు. ఎగువ నుంచి సాగర్ నీరు ఉధృతంగా రావటంతో గండి పడింది. గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నప్పటికీ కాల్వపై నీటిని ఎగువ ప్రాంతంలో నియంత్రించి కాల్వ రీడింగ్ తగ్గించటంలో ఉన్నతాధికారులు విఫలమయ్యారు. వర్షాలు పడే సమయంలో సాగర్ కాల్వ నీరు నియంత్రించుటకు ఎగువ నుండి దిగువ వరకు సిబ్బంది పనిచేయాలి. కానీ రెండు రోజులుగా వర్షాలు పడుతున్నప్పటికీ హెడ్ రెగ్యులేటరైన లింగంగుంట, సంతమాగులూరు ప్రాంతాల్లో ప్రధాన కాలువ నీటి రీడింగ్ తగ్గించకపోవటంతో క్రిందికి నీరు ఉధృతంగా చేరింది. ఎగువన సరైన సమయానికి రీడింగ్ తగ్గించలేదు. గండి పడిన అనంతరం స్థానిక ఎన్ఎస్పీ సిబ్బంది ఉన్నతాధికారులకు రీడింగ్ తగ్గించాలని సమాచారం ఇచ్చారు. రీడింగ్ ఎగువ ప్రాంతంలో తగ్గించిన ఒక పూట రీడింగ్ కొనసాగుతూనే ఉంటుంది. కోనంకి సబ్ డివిజన్ పరిధిలోని అధికారులు గండి సమాచారాన్ని అందుకొని కోటపాడులోని యద్దనపూడి, నూతలపాడు, ద్రోణాదుల, చిమ్మిరిబండ, బోదవాడ, పంమడిపాడు మేజర్లకు నీటిని వదిలినప్పటికీ కేవలం అడుగున్నర మించి చేయలేకపోయారు.

సాగరకాల్వకు గండి పడి పంటలను ముంచెత్తుతున్న వరద

**కాలువల నియంత్రణకు సిబ్బంది కొరత**

కోనంకి సబ్ డివిజన్ పరిధిలోని సాగర్ కాల్వల నియంత్రణకు సరిపడ సిబ్బంది లేకపోవడంతో నిర్వహణ కష్టంగా మారింది. సబ్ డివిజన్ పరిధిలో గతంలో 78 మంది సిబ్బంది ఉండేవారు. ప్రస్తుతం 15 మందే ఉన్నారు. ఇంకొల్లు సెక్షన్ పరిధిలో 18 మంది ఉండవలసి ఉండగా ప్రస్తుతం కేవలం ఒకే ఒక లస్కర్ ఉన్నాడు. దింతో కాల్వల నిర్వహణ కష్టతరంగా మారింది.

**గతంలోనూ గండిపడిన సంఘటన**

ప్రస్తుతం సాగర్ కాల్వ గండి పడిన ప్రాంతంలో గతంలోనూ రెండుసార్లు గండి పడిన సందర్భాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో కట్టలు బలహీనంగా ఉంటాయి. దీంతో ఒక్కసారిగా శనివారం రాత్రి వర్షపు నీటికితోడు ఎగువ నుంచి కాలువ నీరు ఉధృతంగా రావటంతో ఉధృతికి కోతకు గురై పెద్ద గండి పడిందని రైతులంటున్నారు.

**గండి పూడ్చిన టిడిపి నాయకులు**

స్థానిక పొలిమేర ఆంజనేయ స్వామి సమీపంలో సాగర్ కాల్వకు పడిన గండిని శాసన సభ్యులు ఏలూరు సాంబశివరావు సూచనతో పావులూరుకు చెందిన టిడిపి నాయకులు ఇసుక, మట్టి బస్తాలతో తాత్కాలికంగా అడ్డువేశారు. కాల్వ కట్టపై బురదతో బస్తాలను చేర్చటమే అక్కడకు కష్టతరంగా మారింది. అయినప్పటికీ నాయకులు శ్రమించి ఇసుక, మట్టి బస్తాలతో అడ్డుకట్ట వేసి గండిని నివారించారు. ఎగువ నుంచి కాల్వకు ఉధృతి కూడా తగ్గుతుంది. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి గుంజి వెంకట్రావు, తన్నీరు రామాంజనేయులు, నారి శెట్టి రాంబాబు, రవి పాల్గొన్నారు.

సాగర్ కాల్వ గండి పూడ్చిన టిడిపి నాయకులు

పొంగిపొర్లుతున్న పోలూరు వాగు

## నిలిచిపోయిన రాకపోకలు

**ప్రజాశక్తి -యద్దనపూడి**

మండలంలోని పోలూరు గ్రామానికి ఇతర గ్రామాలు, మండల కేంద్రంతో సంబధాలు తెగిపోయాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు వల్ల శనివారం రాత్రి నుండి పోలూరు వాగు ఉపోంగి పార్లడంతో ఆ గ్రామానికి రాక పోకలు నిలిచి పోయాయి. వర్షాలు వచ్చినప్పుడు ఈ వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఇలాంటి పరిస్థితి ఎదురౌతుంది. గతంలో కూడా వరదల్లో ఇద్దరు చనిపోయారు. వాగుపై ఎత్తయిన వంతెన నిర్మించి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

చెరుకుపల్లిలో నీట మునిగిన వరి పొలాలు

## ఆరేపల్లి పొలాల్లో నిలిచిన నీరు

**ప్రజాశక్తి - చెరుకుపల్లి**

భారీ వర్షాలకు పొలాలు నీట మునిగాయి. 50 శాతానికి పైగా వరి నాట్లు వేసిన పొలాలు కాలువలు, చెరువులను తలపిస్తున్నాయి. మండలంలోని చెరుకుపల్లి, గుల్లపల్లి, ఆరుంబాక, కావూరు, బలుసులపాలెం, ఆరేపల్లి, తూర్పుపాలెం, రాజోలు, ఆళ్లవారిపాలెం, కనగాల, గూడవల్లి, నడింపల్లి, కావూరు, రాంబట్లపాలెం, తుమ్మలపాలెం, కుంచాల వారిపాలెం గ్రామాల్లో సగానికిపైగా నాట్లు వేసిన వరి పొలాల్లో మోకాలి లోతులో నీరు నిలిచి ఉన్నాయి. మురుగు కాలువల ద్వారా నీరు వెళ్లకపోవడంతో పొలాల్లో నీరు అట్లాగే ఉండి పోయింది. బాడువ పొలాలు, మెట్ట పొలాల్లో అధిక శాతం నీరు నిలబడింది. నీరు పోయేసరికి వారంపైనే పట్టే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. అన్ని రోజులు నీటిలో ఉన్న పైరులు కుళ్ళి పోతదని రైతులు చెబుతున్నారు.

ప్రజాశక్తి
5
సోమవారం 2 సెప్టెంబర్ 2024

# ఎస్.కొత్తపల్లిలో విషాదం

## నీటి కుంటలో పడి ముగ్గురు చిన్నారులు మృతి

**ప్రజాశక్తి-పెద్దారవీడు**

నీటి కుంటలో పడి ముగ్గురు చిన్నారులు మృతిచెందిన ఘటన పెద్దారవీడు మండలంలోని ఎస్.కొత్తపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. చిన్నారుల మృతితో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆదివారం పాఠశాలకు సెలవు కావడం... గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం ఆదివారం మధ్యాహ్నం సమయంలో తెరిపించడంతో గ్రామానికి చెందిన కొత్తపల్లి శివ (11), కొత్తపల్లి మను (9), ఆరవీటి ఏడుకొండలు (9) ఆటలాడుకునేందుకు ఇంటి నుండి బయటకు వచ్చారు. ఆ గ్రామ సమీపంలోని ఓ రైతు ఏర్పాటు చేసుకున్న నీటి కుంట వద్దకు వెళ్లారు. కాళ్లు, చేతులు శుభ్రం చేసుకునేందుకు నీటి కుంటలో ఒక బాలుడు దిగగా అతడు నీటిలోకి జారిపడ్డాడు. అతడిని కాపాడేందుకు మిగిలిన ఇద్దరూ ప్రయత్నించగా వాళ్లు కూడా కుంటలో పడి.. మృతి చెందారు. నీటి కుంట సమీపంలో ఇటుకబట్టీ తయారీ వద్ద ఉన్న ఓ వృద్ధుడు చిన్నారులు నీటి కుంటలో దిగిన విషయాన్ని తన వద్ద ఉన్న ఫోన్ ద్వారా గ్రామంలోని తెలిసిన వ్యక్తులకు సమాచారం అందించారు. మృతి చెందిన కొత్తపల్లి శివ మార్కాపురంలోని ఓ ప్రైవేటు విద్యా సంస్థలో ఆరో తరగతి చదువుతున్నాడు. ఆరవీటి ఏడుకొండలు అదే గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో

కొత్తపల్లి శివ, మను, ఏడుకొండలు (ఫైల్)

నాలుగో తరగతి చదువుతున్నాడు. కొత్తపల్లి మను కూడా అదే గ్రామంలో మూడో తరగతి చదువుతున్నాడు. ముగ్గురు చిన్నారులు మృతిచెందడంతో ఆ గ్రామం అంతా శోక సముద్రంలో మునిగింది.

- తల్లిదండ్రులు భువనేశ్వరి, విశ్వరూపాచారిలకు ముగ్గురు సంతానం. ఇద్దరు మగ పిల్లలు, ఒక కుమార్తె ఉంది. చనిపోయిన కొత్తపల్లి శివ రెండవ సంతానం. వడ్రంగి పనితో వచ్చే అరకొర ఆదాయంతో ముగ్గురు పిల్లలను చదివించుకుంటున్నారు. కుమారుడి మృతితో తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. కొత్తపల్లి మను తల్లిదండ్రులు సువర్ణ, భానుమూర్తి ఆచారి. వీరికి ముగ్గురు మగ పిల్లలు. నీటికుంటలో చనిపోయిన 'మను' చివరి సంతానం. కొత్తపల్లి శివ, కొత్తపల్లి మను ఇద్దరూ అన్నదమ్ముల పిల్లలే..

ఆరవీటి రమాదేవి, శ్రీనివాసులు రజక వృత్తిలో కొనసాగుతున్నారు. ఆదాయం సరిపోవడం లేదని రజక వృత్తి ముగించిన తరువాత కూరగాయలు అమ్ముకుంటూ వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. వారికి ఇద్దరు కుమారులు కాగా... మృతి చెందిన ఆరవీటి ఏడుకొండలు రెండో సంతానం. అదే గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడు ఏడుకొండలు మరణంతో వారు సొమ్మసిల్లి పడిపోయారు.

మార్కాపురం ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ వెంకట సునీల్ ఘటనాస్థలాన్ని సందర్శించారు. ప్రమాదం ఎలా జరిగిందని స్థానికుల ద్వారా ఆరా తీశారు. పెద్దారవీడు ఎస్ఐ అనిల్‌కుమార్ ప్రమాదాన్ని పరిశీలించారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన వారిలో ఎంపిడిఒ రాజ్‌కుమార్, డిప్యూటి తహశీల్దారు రాజేష్, విఆర్ఓ రమాదేవి, పంచాయతీ కార్యదర్శులు సుబ్బారావు, బాలకోటయ్య తదితరులు ఉన్నారు. టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు కూడా అక్కడకు చేరుకున్నారు. బాధితులను ఓదార్చారు. చిన్నారుల మృతదేహాల వద్ద నివాళులర్పించారు. ఆయన వెంట టిడిపి మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, టిడిపి మాజీ మండల కన్వీనర్ గొట్టం శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు దండా వెంకటేశ్వరెడ్డి, తిరుమలరెడ్డి వెంకటరెడ్డి, మాజీ జడ్‌పిటిసి జడ్డా రవి ఉన్నారు.

# పునరావాసాలకు 'లంక' గ్రామస్తులు

- కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో 250 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు
- లోతట్టు ప్రాంతాలలో ఎన్.డి.ఆర్.ఎఫ్, రెస్క్యూ బృందాలు మొహరింపు

వరద ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ తుషార్‌డూడి

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

లోతట్టు ప్రాంతాలలోని ప్రజలు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సురక్షితమైన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్‌డూడి సూచించారు. ఎగువ నుండి వస్తున్న వరద కారణంగా ప్రకాశం బ్యారేజ్ గేట్‌లు తెరవడం వల్ల కృష్ణా నదిలో వరద ఉధృతి పెరగడంతో జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారి ఎంవి శేషగిరి బాబు, జిల్లా ఎస్పీలు కొల్లూరు మండలంలోని చిలుమూరు లంక గ్రామ ప్రజలను అప్రమత్తం చేసి ఆదివారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాసాలకు తరలించారు. అనంతరం లంక గ్రామాలను, అరవింద వారిది వద్ద కృష్ణానది ప్రవాహాన్ని పరిశీలించారు. వారధి వద్ద కష్ణానది కరకట్ట బలహీనంగా ఉండడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని, కరకట్ట తెగితే కొల్లూరు లంక గ్రామాలు ముంపునకు గురికావచ్చని, రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉన్నదని, వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కొల్లూరు మండలంలోని చిలుమూరు లంక గ్రామంలో ప్రత్యేక అధికారితో పాటు జిల్లా కలెక్టర్ సమక్షంలో గ్రామంలో పర్యటించి స్థానిక ప్రజలతో మాట్లాడి లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాసాలకు వెళ్లాలని అవగాహన కల్పించారు. స్థానిక పోలీస్ అధికారులతో మాట్లాడి వరద ప్రభావం ఎక్కువ ఉన్న ప్రదేశాలలో పోలీస్ సిబ్బందిని నియమించి పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత పరిణామాలను దష్టిలో ఉంచుకొని అడిషనల్ ఎస్పి టి.పీ విఠలేశ్వర్ ఆధ్వర్యంలో ఇద్దరు డిఎస్పీలు, ముగ్గురు సిఐలు, 15 మంది ఎస్ఐలతో కలిపి సుమారు 250 మంది పోలీస్ అధికారులు సిబ్బందితో కష్ణానది పరివాహక లోతట్టు ప్రాంతాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి టి.పీ విఠలేశ్వర్, రేపల్లె డిఎస్పి టి. మురళీకృష్ణ పాల్గొన్నారు.

# పశ్చిమాన రాకపోకలకు ఆటంకం

- పొంగిన వాగులు..వంకలు..
- సహాయక చర్యలపై కలెక్టర్ అన్సారియా సమీక్ష

**ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో**

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం శనివారం అర్ధరాత్రి తీరం దాటింది. దీని ప్రభావంతో మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే.. శనివారం నాడు జిల్లాఅంతటా భారీ వర్షం కురిసింది. వాగులు, వంకలు పొంగాయి. ఆదివారం ఉదయం కూడా పశ్చిమ ప్రాంతంలో పలుచోట్ల రాకపోకలు ఆగిపోయాయి. దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో వాగులు పొంగడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నల్లమలలో కురిసిన భారీవర్షానికి గుండ్లకమ్మకు నీటి వరద పెరిగింది. ఎగువప్రాంతంలో గుండ్లకమ్మ ఉధృతంగా ప్రవహిస్తోంది. చెరువులు నిండుతున్నాయి. నల్లమల అడవుల్లోనూ భారీవర్షం కురిసింది. దీంతో వృక్షాలు, జంతుజాలాలకు మేలు జరిగింది. పంటలకు పెద్దగా నష్టం ఏమీ జరగలేదు. అల్పపీడనం తీరం దాటడంతో ఆదివారం ఉదయం వర్షం తగ్గింది. స్వల్పజల్లులే కనిపించాయి. శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకూ అంటే 24 గంటల్లోనే జిల్లాలో 83.7 మి.మీ.ల వర్షపాతం కురిసింది. 12 మండలాల్లో 100 నుంచి 168 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. ముండ్లమూరు మండలంలో 168.4 మి.మీ.లు అత్యధికంగా నమోదు కాగా తక్కువగా టంగుటూరులో 42.2 మి.మీ.లు నమోదైంది. త్రిపురాంతకం 142.8, నాగులుప్పలపాడు 130.6 మి.మీ.లు, మద్దిపాడు 126.4 మి.మీ.లు కురిచేడు 126.0 మి.మీ.లు, తాళ్లూరు 124.0 మి.మీ.లు, పుల్లలచెరువు 122.2, చీమకుర్తి 117.2, మార్కాపురం 116.8, దోర్నాల 107.6, దొనకొండ 107.4, పొదిలి 100.4, వైపాలెం 96.0, కొనకొనమిట్ల 92.4, ఒంగోలు 89.4 మి.మీ.లు నమోదైంది. మిగతా మండలాల్లో మోస్తారు వర్షం కురిసింది. జిల్లా సగటు 83.7 మి.మీ.లు తేలింది. ఇక వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలపై కలెక్టర్ అన్సారియా వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డ్రైనేజీలు శుభ్రం చేయడం, తాగునీటి జలాలు కలుషితం కాకుండా చూడటం వంటి చర్యలు తీసుకోవాలన్నారు.

గుండ్లకమ్మ నదిలో పెరుగుతున్న నీటి ప్రవాహం

దోర్నాలలో పొంగి పొర్లుతున్న వాగు

**మార్కాపురం:** మార్కాపురం ప్రాంతంలో చాలా కాలం తరువాత భారీ వర్షాలు కురవడం జరిగింది. తుఫాను ప్రభావంతో శుక్రవారం రాత్రి నుండి ప్రారంభమైన వర్షపు జల్లు ఎడతెరపి లేకుండా ఆదివారం కూడా కొనసాగింది. శనివారం నాడు 40.4 మిల్లీ మీటర్ల వర్షం కురింది. ఆదివారం 76.4 మిల్లీ మీటర్ల వర్ష పాతం నమోదైంది. ఈ మూడు రోజుల్లో 116.4 మిల్లీ మీటర్ల వర్ష పాతం నమోదు కాబడింది.

తాగునీటికి సైతం కటకటలాడుతున్న తరుణంలో తుఫాను ప్రభావంతో కురిసిన వర్షం ప్రజలకు, రైతన్నలకు ఊరటనిచ్చింది. భారీ వర్షం కారణంగా వాగులు, చెరువుల్లో జలకల కనపడుతోంది. మార్కాపురం సమీపంలోని గుండ్లకమ్మ నదిలో నీటి ప్రవాహం కొనసాగుతోంది. మార్కాపురం చెరువుకు సప్లయ్ ఛానల్ ద్వారా నీరు చేరుతోంది. మండలంలోని తిప్పాయపాలెం, పెద్దనాగులవరం, వేములకోట, మిట్టమీదపల్లి, బొందలపాడు గ్రామాల్లోని చెరువుల్లో నీరు చేరింది. వ్యవసాయానికి ఈ వర్షం అనుకూలమని రైతులు అంటున్నారు. మొన్నటి వరకు అడుగంటిన పాతాళగంగ పైకి ఉబికే అవకాశం ఉందని రైతులు ఆనందంతో ఉన్నారు. భూగర్భ జలమట్టం పెరిగే అవకాశం ఉండటంతో వ్యవసాయ గొట్టపు బోరు బావులన్నీ వినియోగంలోకి వచ్చే అవకాశం ఉంది. బోర్లలో నీటి లభ్యత ఉంటే ఈ ఏడాది పంటలు పండించే అవకాశం ఉంటుంది. మార్కాపురం ప్రాంతంలో వ్యవసాయం ప్రారంభ సమయం కూడా ఇదే. ఇప్పటి వరకు మార్కాపురం మండలంలో ఏడు వేల ఎకరాల్లో మాత్రమే వివిధ రకాల పంటలు సాగుబడిలో ఉన్నాయి. కంది 430 హెక్టార్లలో, మిరప 80 హెక్టార్లలో, 2063 హెక్టార్లలో పత్తి పంట సాగు చేయడం జరిగింది. ఈ వర్షంతో సాగు చేసిన అన్ని రకాల పంటలకు ప్రయోజనం కలుగుతుందని వ్యవసాయ అధికారులు అంటున్నారు. సాగు ఈ ఏడాది పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. వాతావరణ ఇలా అనుకూలిస్తే ఈ ఏడాది దాదాపు కరువు లేనట్లేనని వ్యవసాయ అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మార్కాపురం మండలంలోని తిప్పాయపాలెం గ్రామంలో నీరు చేరింది. గృహాల్లోకి నీరు చేరుకుంది. ఇండ్లలోని వస్తువులు తడిసిపోయాయి. అధిక వర్షంతో ఒక్కసారిగా నీరు చేరడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. విషయాన్ని మార్కాపురం తహశీల్దారు కె.చిరంజీవికి చెప్పగా రెవెన్యూ సిబ్బందిని గ్రామానికి పంపారు. గ్రామంలో నిలిచిన నీటిని పంట కాలువలకు మళ్లించే చర్యలు చేపట్టారు. జెసిబి యంత్రాల సాయంతో గ్రామంలో నీటిని బయటకు పంపుతున్నారు. ఈ పనులను ఆ గ్రామ విఆర్ఒ షేక్ మహబూబ్‌వలి పర్యవేక్షిస్తున్నారు.

### ఘాట్ రోడ్డు మూసివేత

**పెద్దదోర్నాల:** భారీ వర్షాల కారణంగా ఘాట్ రోడ్డులో వాగులు పొంగి పొర్లే ప్రమాదం ఉండడం, కొండ చరియలు విరిగి పడే ప్రమాదం ఉండడంతో రహదారిని తాత్కాలికంగా మూసివేశారు. ఆత్మకూరుకు పెద్దారవీడు మండలంలోని కుంట నుంచి గిద్దలూరు మీదుగా వాహనాలను మళ్లించారు. అలాగే మండలంలోని వై చెర్లోపల్లి, చిలకచర్ల గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. గంటావానిపల్లి, కడపరాజుపల్లి గ్రామాల వద్ద వాగులు పొంగి పొర్లుతున్నాయి. దీంతో పెద్దదోర్నాల వెళ్లే వాహనాలను పెద్దారవీడు మండలం కుంట నుంచి మళ్లించారు.

గుండ్లకమ్మ నదిలో నీటి ప్రవాహం

# వరదతో రైతులు అప్రమత్తం

వరద ప్రభావంతో తరలించుకుంటున్న ఎరువులు

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

కృష్ణా నదికి ప్రకాశం బ్యారేజీ నుండి విడుదల చేసిన వరద నీటితో లంక గ్రామాల రైతులు పంటలకు వినియోగించుకునే ఎరువులను సురక్షిత ప్రాంతాలకు తరలించుకునే పనిలో నిమగ్నం అయ్యారు. పశువుల మేత, ఎండు గడ్డి వరదలకు తడిసిపోతే వరదలు తగ్గాక మేపటానికి గడ్డి కూడా దొరికే పరిస్థితి ఉండదని కొందరు రైతులు ముందుగానే ఎండు గడ్డిని సురక్షిత ప్రాంతాలకు తరలించుకుంటున్నారు. ఈపాటికే తయారీ దశకు చేరుకున్న అరటి గెలలను రైతులు వరద సంభవిస్తే దెబ్బతింటాయని అయిన కాడికి నరికి అమ్ముకుంటున్నారు. వరద నీరు వెల్లటూరు వద్దగల చిన్నరేవుకు చేరుకొని ఇరువైపులా ఉన్న పంట పొలాలను ముంచేత్తుతూ ఉంటంతో నదికి అంచున ఉన్న విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు నీటిలో మునిగిపోతున్నాయి. రైతులు వ్యవసాయ విద్యుత్ మోటార్లను బయటికి తరలిస్తున్నారు. మరికొందరు నిర్లక్ష్యంతో వరద ప్రభావం అంతగా ఉండదునే ధోరణిలో వ్యవహరిస్తున్నారు. అధికారుల హెచ్చరికలను పాటించి ముందుగానే శిబిరాలకు తరలి వెళ్ళిపోతే ఇంటి వద్ద ఉన్న పశువులు ఇతర సామాగ్రి గృహొపకరణాల పరిస్థితి ఏమవుతుందోనని, ఇదే ఆసరాగా తీసుకుని కొందరు తాళాలు పగల కొట్టి ఇంటిలోని విలువైన వస్తువులను దొంగలించే అవకాశం ఉందని లంక గ్రామాల ప్రజలు భయందోళనకు గురవుతున్నారు.

**వరద ఎదుర్కోవటానికి సిద్ధం**

వరద పరిస్థితిని ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశామని తహశీల్దారు ఎం శ్రీనివాస రావు తెలిపారు. లంక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వెల్లటూరు జెడ్‌పి ఉన్నత పాఠశాల, విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, భట్టిప్రోలు ఉన్నత పాఠశాల్లో శిబిరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బాధితులకు భోజనం, నివాస వసతి, వైద్య సదుపాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ముంపు గ్రామాలను వదిలి శిబిరాలకు తరలిరావాలని సూచించారు. రేపల్లె ఆర్డిఓ హేళషారోన్ నిరంతరం లంక గ్రామాలు, శిబిరాలను పర్యవేక్షిస్తున్నారు. ఆయా గ్రామాలకు కేటాయించిన టీములకు తగిన సూచనలు చేశారు. ప్రజలను శిబిరాలకు తరలించేందుకు కృషి చేస్తున్నారు.

చిన్న రేవులో నీట మునిగిన విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్

మొక్కలు నాటుతున్న జనసేన నాయకులు

## ఘనంగా పవన్‌కల్యాణ్ పుట్టినరోజు వేడుకలు

**ప్రజాశక్తి - కొల్లూరు**

జనసేన మండల అధ్యక్షులు బొందలపాటి చలమయ్య ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక ఎస్సీ కాలనీ నుండి దోనెపూడి వరకు రోడ్డుకు ఇరుపక్కల మొక్కలు నాటారు. పవన్ కళ్యాణ్ చేపట్టిన క్లీన్ ఆంధ్ర, గ్రీన్ ఆంధ్ర కార్యక్రమానికి అనుగుణంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలనే నినాదంతో 500పైగా మొక్కలు నాటారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. వంద మందికిపైగా రక్త దానం చేశారు. కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పూసా రాజేష్, సమ్మెట దుర్గాప్రసాద్, టి బాలాజీ, తూము నవీన్, ఈమని మణికంఠ, ఈమని పవన్, సనక శివయ్య, నాగరాజు గోపి, సాయి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విరాళం అందిస్తున్న కమ్మ నాగేశ్వరరావు దంపతులు

## రాతి మండప నిర్మాణానికి విరాళం

**ప్రజాశక్తి - అద్దంకి**

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం అభివృద్ధిలో భాగంగా దేవస్థానం రాఖి మండపం నిర్మాణంకు భక్తులు, దాతలు ముందుకు వచ్చి భారీ విరాళాలు అందజేస్తున్నారు. మండలంలోని కొంగపాడుకు చెందిన కమ్మ నాగేశ్వరరావు, వెంకట సుజాత దంపతులు రూ.1లక్ష విలువైన చెక్కు ఆలయ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావుకు ఆదివారం అందజేశారు. ప్రతి అమావాస్యకు దేవస్థానంలో దాతల సహకారంతో అరటికాయలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారి తెలిపారు. కార్యక్రమానికి భక్తులు హాజరై తీర్థప్రసాదాలు అందుకోవాలని కోరారు.

మునిగిన పొలాలు పరిశీలిస్తున్న ఎఒ ఆర్ వెంకటేశ్వరరావు

## వరిలో నీళ్లు తొలగించాలి

**ప్రజాశక్తి - కొల్లూరు**

మండలంలోని దోనేపూడి, చిన్న పులివర్రు, రాకింపాడు, క్రాప గ్రామాల్లో నీట మునిగిన వరి పొలాలను ఎఒ ఆర్ వెంకటేశ్వరరావు ఆదివారం పరిశీలించారు. పంట పిలకలు వేసే దశలో ఉన్న పొలాలు 4, 5రోజుల వరకు నీట మునిగిన బతికే అవకాశం ఉన్నదని, అధికంగ ఉన్న నీటిని బయటకు వెళ్లే విధంగా చూడాలని సూచించారు. తరువాత ఎకరాకు 20కేజీల యూరియా, 20 కేజీలు పొటాస్ వేసుకుంటే పొలంలో అధికంగా ఉన్న తేమను యూరియా లాగేసుకుంటుందని, పొటాస్ పురుగులు, తెగుళ్లను తట్టుకునే శక్తి ఇస్తుందని తెలిపారు. పంట పూర్తిగా కోలుకుంటుందని అన్నారు. పంటను నమోదు చేసుకోవాలని చెప్పారు. ఈనెల 15లోపు రైతు సేవ కేంద్రానికి వెళ్లి పాస్ బుక్కు, ఆధార్ జిరాక్స్ కాపీలు ఇచ్చి నమోదు చేసుకోవాలని కోరారు. నష్టపరిహారం పొందేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.

# నీటి మునిగిన పంటల పరిశీలన

**ప్రజాశక్తి - వేమూరు**

భారీ వర్షాలకు నీట మునిగిన వరి పొలాలను శాసన సభ్యులు నక్క ఆనందబాబు ఆదివారం పరిశీలించారు. ఎన్నడూ కనీ, వినీ ఎరుగని రీతిలో కురిసిన భారీ వర్షానికి వేలాది ఎకరాల్లో పంట నీట మునిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు అష్ట, కష్టాలు పడి సాగు చేసిన పంట ఆదిలోనే నీట మునిగిపోవడం రైతులను అన్ని విధాల నష్టాలకు గురిచేసిందని అన్నారు. దెబ్బతిన్న పంటలను నమోదు చేసుకుని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసాని ఇచ్చారు. భారీ వర్షాలు కురిసి పొలాల ముంపుకు గురికాగా కృష్ణా నది వరద నీటితో లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 8లక్షల క్యూసెక్కులకుపైగా వరద నీటిని దిగువకు విడుదల చేయడంతో గృహాలు నీట మురుగే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబిరాలకు తరలిరావాలని సూచించారు. ఈ రాత్రికి వరద మరింత అధికమయ్యే అవకాశం ఉన్నందున అధికారుల అప్రమత్తమై లంక గ్రామాల ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. వరద బాధితుల కోసం ఏర్పాటు చేసిన శిబిరాలను సందర్శించారు. బాధితులకు అవసరమైన సదుపాయాలు, వైద్య శిబిరాలు, భోజన వసతి ఏర్పాట్లను పరిశీలించారు. శిబిరాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఒ హేలా షారోన్, తహశీల్దారు సుశీల, ఎం మురళీకృష్ణ, కనకాల మధుసూదన్ ప్రసాద్ పాల్గొన్నారు.

వరదపై అధికారులతో సమీక్షిస్తున్న ఆనందబాబు

# ఉధృతంగా ప్రవహిస్తున్న ఓగేరు

**ప్రజాశక్తి - సంతమాగులూరు**

మండలంలోని గురిజేపల్లి, చవిటిపాలెం గ్రామాల మధ్య ఓగేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచి పోయాయి. ఈ రెండు గ్రామాల మధ్య ఎత్తు తక్కువగా ఉన్న బ్రిడ్జిపై రెండు అడుగులపైగా వరద నీరు ప్రవహిస్తోంది. ఆదివారం వర్షం లేనప్పటికీ ఎగువన పడిన వర్షానికి ఉధృతంగా నీరు ప్రవహిస్తోంది. సోమవారంకు వాగు ఉధృతి తగ్గే అవకాశం ఉందని ఆయా గ్రామస్తులు చెబుతున్నారు. ఎన్నో ఏళ్లుగా రెండు గ్రామాల మధ్య ఓగేరు వాగుపై బ్రిడ్జి ఎత్తు పెంచాలని, వర్షం వస్తే రహదారి బంద్ అవుతుందని ప్రజాప్రతినిధులకు, చవిటిపాలెం పల్లె నిద్రకు వచ్చిన కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఎస్టిమేషన్లు తప్ప మంజూరు లేదన్నారు. ఈ రహదారి గుండా నిత్యం మిన్నెకల్లు, తంగేడుమల్లి, చవిటిపాలెం గ్రామాల ప్రజలు ఆటోలు, మోటార్ సైకిళ్ల నరసరావుపేట, చిలకలూరిపేట, గురిజేపల్లి గ్రానైట్ క్వారీలకు వెలుతుంటారు. కార్లు, గ్రానైట్ లోడుతో ట్రాలీలు వెలుతుంటాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఒగేరు వాగుపై బ్రిడ్జి ఎత్తు పెంచి నిర్మాణం చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న ఓగేరు వాగు

రోటరీ ఆధ్వర్యంలో చుండూరి ప్రోత్సాహంతో రక్తదానం

## రోటరీ ఆధ్వర్యంలో రక్తదానం

**ప్రజాశక్తి - అద్దంకి**

చుండూరి మురళి సుధాకరరావు ప్రోత్సాహంతో ఆయన మిత్రులైన శివారెడ్డి, చెన్నుపల్లి వాసు, స్టిక్కరింగ్ ప్రసన్న రోగికి ఆదివారం రక్తదానం చేశారు. బైపాస్ సర్జరీ నిమిత్తం విజయవాడ మణిపాల్ ఆసుపత్రిలో చేరిన అద్దంకి వ్యాయామ ఉపాధ్యాయుడు ముద్దన విష్ణ ప్రసాద్‌కు ఎబి పాజిటివ్ రక్తం అత్యవసరమని వైద్యులు సూచించారు. దీంతో రోగి బంధువులు రోటరీ క్లబ్ కార్యదర్శి, బ్లడ్ డొనేషన్ చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావును సంప్రదించారు. ఒకవైపు తుఫాన్ బీభత్సం వలన మంగళగిరి టోల్ గేట్ వద్ద వరదనీరు ముంచెత్తి రాక పోకలకు అంతరాయం ఏర్పడినప్పటికీ మురళీసుధాకరరావు రక్తదానం చేస్తున్న మిత్రులు ప్రయాణిస్తున్న కారును టోల్ గేటు వద్ద వదలి జోరున వర్షంలో కాలినడకన రెండు దకిలోమీటర్లు నడిచి అక్కడి నుండి బస్సులో విజయవాడ ఆసుపత్రికి చేరి రక్తదానం చేశారు. అననుకూల పరిస్థితుల్లో సైతం రక్తదానం చేసిన శివారెడ్డి, చెన్నుపల్లి వాసు, స్టిక్కరింగ్ ప్రసన్నను, వారిని ప్రోత్సహించిన మురళీ సుధాకరరావును రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ చప్పిడి వీరయ్య అభినందించారు.

మత్స్యకారులతో మాట్లాడుతున్న ఎస్ఐ శివ కుమార్

## మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాశక్తి - చీరాల**

మత్స్యకారులు వేటకు వెళ్లే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఈపూరుపాలెం ఎస్ఐ శివకుమార్ అన్నారు. మండలంలోని వాడరేవు సముద్ర తీరం నుండి శనివారం ఉదయం ముగ్గురు మత్స్యకారులు వేటకు వెళ్లారు. వేటకు వెళ్లిన సమయంలో సముద్రంలో సూరార సత్యబాబుకు చెందిన ఫైబర్ బోటుకు అడుగు భాగంలో రంధ్రం పడింది. గ్రహించిన యజమాని సముద్ర తీరంలో ఆపి ఇతర పడవుల సాయంతో బోటుకు లంగర్ వేసి ఒడ్డుకు చేరారు. అలాగే బోటును బయటకు తెచ్చేందుకు వైజాగ్ నుంచి గజ ఈతగాళ్లను పిలిపించి ప్రయత్నించారు. అయితే బోటు 25మీటర్ల లోతులో ఉండడంతో ఫలితం లేదు. దీంతో ఈపురుపాలెం ఎస్ఐ శివ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని మత్స్యకారులతో మాట్లాడారు. బోటును ఒడ్డుకు చేర్చేందుకు అధికారులతో మాట్లాడుతున్నట్లు వివరించారు. ఎస్ఐ వెంట స్టేషన్ సిబ్బంది, మత్స్యకారులు ఉన్నారు.

## తులసమ్మ మృతి పట్ల సంతాపం

**ప్రజాశక్తి - పర్చూరు**

తులశమ్మ (77)

మండలంలోని వీరన్న పాలెంకు చెందిన మాజీ జెడ్‌పిటిసి యార్లగడ్డ తులసమ్మ (77) మృతి పట్ల ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు సంతాపం తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. తులసమ్మ మృతి తీవ్ర విచారకరం అన్నారు. ఆమె మృతి తెలుగుదేశంకు, కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. తొలి జడ్పిటిసిగా అభివృద్ధిలో కీలక భూమిక పోషించారని గుర్తు చేశారు. తెలుగుదేశంకు ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె గుంటూరు వైద్యశాల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

ప్రజాశక్తి
7
సోమవారం 2 సెప్టెంబర్ 2024

వరి పొలాలు పరిశీలిస్తున్న ఎఒ వి రమేష్ బాబు

## అన్నదాతకు ఆరంభంలోనే ఎదురుదెబ్బ

**ప్రజాశక్తి - నగరం**

రైతుల పరిస్థితి దిక్కుతోచని స్థితిలో ఉంది. మొన్నటి వరకు నీటి కోసం ఎదురు చూస్తున్న రైతులకు ఇప్పుడు అతివృష్టి ముంచెత్తింది. మండలంలో వాయుగుండం ప్రభావంతో 144.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. నిన్నటి వరకు కాలువల్లో నీరు లేక రైతులు పంటలు సాగుచేయలేదు. ఇప్పుడు కాలువలు పొంగిపొర్లి పంట పొలాలు పూర్తిగా మునిగిపోయేలా చేశాయి. కుండపోత వర్షంతో ఆర్ఎం డ్రైన్ నుండి నీరు పొంగి పొలాలన్నీ నిండిపోయాయి. పంటలు నాశనం అయ్యే పరిస్థితి ఏర్పడింది. నాట్లు వేసిన కొన్నిరోజులకే వరి పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. రైతులు పంటలను కాపాడుకోవడానికే ప్రయత్నిస్తున్న సమయంలో వర్షాల ప్రభావంతో పంటను రక్షించడం కష్టంగా మారింది. నష్టపోతామనే తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టకపోవడం, నీరు పొలాల్లోనే ఉండిపోవడంతో పంటలు నష్టపోవడం ఖాయమని భావిస్తున్నారు. రైతులు, ప్రభుత్వాన్ని, వ్యవసాయ అధికారులను, డ్రైనేజీ అధికారులను వేడుకుంటున్నారు. వారి పంటలను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఉన్న సంక్షోభ సమయంలో ప్రభుత్వం రైతులకు అండగా ఉండాలని, విజ్ఞప్తి చేస్తున్నారు. ఎఒను వివరణ అడగగా 10వేల హెక్టార్ల సాగుభూమి ఉండగా 6నుండి 7వేల హెక్టార్ల వారి నాట్లు వేశారని, ఈ వర్షం ప్రభావంతో 5వేల ఎకరాలు నీట మునిగినట్లు గుర్తించమని తెలిపారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ ఖాదర్ బాషా

## మద్యం వల్ల నష్టాలపై అవగాహన

**ప్రజాశక్తి - అద్దంకి**

అద్దంకి పట్టణ పరిసరాల ప్రాంతాల్లో మద్య పానం సేవించరాదని, ఎవరైనా చట్ట వ్యతిరేకంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యాన్ని సేవిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్ఐ ఖాదర్ భాషా హెచ్చరించారు. భవానీ సెంటర్లో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. పట్టణ శివారు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. మద్యం సేవిస్తున్న యువకులకు మద్యం వలన కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి అన్నారు. సురక్షితంగా గమ్యస్థానాలు చేరుకోగలుగుతారని అన్నారు. ఒక ప్రమాదంతో రెండు కుటుంబాలు చిన్న భిన్నం అవుతాయని అన్నారు. మద్యం సేవించకుండా ఉంటే ఆర్థిక అభివృద్ధితోపాటు కుటుంబాలు వీధిన పాలు పడకుండా ఉంటాయన్నారు.

## సురక్షిత ప్రాంతాలకు రావాలి

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుక సందర్భంగా జనసైనికులు సమాజ సేవకు కృషి చేయాలని ఉమ్మడిగుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి సోమరౌతు జనసేన కోరారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. లంక గ్రామాల్లో వరద ఉధృతి దృష్ట్యా ప్రజలు అధికారుల సూచనలు మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలిరావాలని కోరారు.

# వరి, పత్తి రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

**ప్రజాశక్తి - పర్చూరు**

మండలంలోని చేరుకురు, కొత్తపాలెంలోని వరి, ప్రత్తి పొలాలను ఎడిఎ ఎన్ మోహనరావు ఆదివారం పరిశీలించారు. అధిక వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. పొలంలో నీటిని తీసివేసి, ఎకరాకు 30కేజీల యూరియా, 15కేజీల ఎంఒపి ఎరువును బూస్టర్ డోస్‌గా వేసుకోవాలని చెప్పారు. వరి విత్తిన 15నుండి 20 రోజులపైబడి కలుపు నివారణకు ఏకారానికి 100ఎంఎల్ బిస్ పైరిబాక్, సోడియం 10శాతం ఎస్ఎల్‌ను గానీ, ట్రైయఫామెన్, ఇథాక్సి సల్ఫ్యూరాన్ 30శాతం డబ్ల్యుజి మందును ఎకరాకు 90 గ్రాములను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని చెప్పారు. వెద వరి 25 నుండి 30 రోజులు మధ్యలో మెట్ సల్ఫ్యూరాన్ మిథైల్, క్లోరిమరూన్ మందును ఎకరాకు 8 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి కలుపు నివారణ చేసుకోవాలని చెప్పారు. వరి నారు మడిలో నీరు నిల్వ లేకుండా పూర్తిగా బయటకు వెళ్ళ బెట్టిన తర్వాత, 5సెంటుల నారు మడికి 1కిలో యూరియా, 1కిలో పొటాష్ వేసుకోవాలని చెప్పారు. నారు మడికి ఒక లీటర్ నీటికి 2 గ్రాముల కార్బెండ జిమ్, మాన్ కో జెబ్ పిచికారి చేయాలని చెప్పారు. ప్రత్తి పైరులో నిల్వ ఉన్న నీటిని బయటకు పంపాలని చెప్పారు. మల్టీ కె (13-0-45) లేదా 19-19-19 లు ఒక లీటర్ నీటికి 10 గ్రాముల చొప్పున పిచికారి చేయాలని చెప్పారు. ఒక లీటర్ నీటికి 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ పిచికారి చేయాలని చెప్పారు. ప్రత్తిలో నీటిని తీసిన తర్వాత ఎకరాకు యూరియా 25 కేజీలు, 15 కేజీల ఎంఒపి ఎరువును బూస్టర్ డోస్‌గా వేయాలని తెలిపారు. బోరాక్స్ మందును ఒక లీటర్ నీటికి 1.5 గ్రాము కలిపి పిచికారి చేయాలని చెప్పారు. ప్రత్తిలో ఆకు మచ్చ, బ్యాక్టీరియా తెగుళ్ల నివారణకు 10 లీటర్ల నీటికి సిఒసి (కాపర్ ఆక్సీ క్లోరైడ్) 30 గ్రాములు, 1 గ్రాము ప్లాంటోమైసిన్ కలిపి పిచికారి చేయాలని చెప్పారు. పర్యటనలో చెరుకూరు, కొత్త పాలెం విఎఎలు నాగ బాబు, రాజీవి, రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎడిఎ మోహనరావు

# మినుము పంట రక్షణకు చర్యలు: ఏవో

**ప్రజాశక్తి - పంగులూరు**

గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు మినుము పంటలో అక్కడక్కడ వర్షం నీరు నిలిచి ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో పంటను రక్షించుకునేందుకు రైతులు చర్యలు తీసుకోవాలని ఎ డి సుబ్బారెడ్డి సూచించారు. మండలంలోని కొండమూరు, రేణింగవరం గ్రామాల్లో మినుము పంటను ఆయన ఆదివారం పరిశీలించారు. పంటలో నిలిచిన నీటిని బయటకు పంపించాలని చెప్పారు. లీటర్ నీటికి రెండు గ్రాముల యూరియా కలిపి పిచికారి చేయాలని చెప్పారు. లేదా పొటాషియం నైట్రేట్ లీటరు నీటికి నాలుగు గ్రాముల చొప్పున కలిపి పైరుపై వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలని అన్నారు. ప్రత్తి పొలాల్లో నీరు నిల్వ ఉంటే ఆ నీటిని తీసివేయాలని చెప్పారు. పొలం ఆరేవిధంగా చూడాలని చెప్పారు. మల్టీ-కే (13.0.45) 10 గ్రాములు లేదా పోలిఫీడ్ (19:19:19) 10 గ్రాములు లేదా యూరియా 20 గ్రాములు, 10 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని చెప్పారు. బూస్టర్ డోస్ గా 30కిలోల యూరియా, 10కిలోల పొటాష్ ఎకరాకు వేసుకోవాలని అన్నారు. బోరాక్స్ 1.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు.

మినుము పంటను పరిశీలిస్తున్న ఎఒ డి సుబ్బారెడ్డి

# జగనన్న కాలనీవాసుల పరిస్థితి అగమ్యగోచరం

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

భారీ వర్షానికి ఓపక్క పంట పొలాలు నీటిలో మునిగిపోయి. చెరువులను తలపిస్తున్నాయి. మరో పక్క గత ప్రభుత్వం మంజూరు చేసిన జగనన్న కాలనీ కూడా పూర్తిగా నీటిలో మునిగింది. ప్రజలు భయబ్రాంతులకు గురిచేస్తుంది. భట్టిప్రోలులో వెల్లు మండికిపైగా నివేసిన స్థలాల కేటాయించగా వాటిలో గృహాలు నిర్మించు కున్న వారిలో కొన్ని కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. కాలనీ పూర్తిగా నీటిలో మునిగిపోవడంతో రహదారులపై మూడు నుండి నాలుగు అడుగుల మేర వర్షపు నీరు చేరింది. కాలనీలో నివాసం ఉంటున్నవారు బయటికి రావడానికి నానా అవస్థలు పడుతున్నారు. సొంత స్థలాలు, గృహాలు గాని లేని పేదలు అద్దె ఇళ్లలో నివసించలేక అప్పులు చేసి ఇళ్ళుపూర్తి చేసుకున్నామని, కాలనీలో ఎక్కువ మంది నివాసం లేకపోయినా మరో మార్గం లేక తాము ఇక్కడే నివాసం ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కాలనీలో వర్షపు నీరు చుట్టుముట్టడంతో బయటికి వచ్చే పరిస్థితి లేక ఇంటిలోనే బిక్కు బిక్కు మంటూ కాలం వెళ్లదీస్తున్నట్లు వాపోతున్నారు. కనీసం రహదారులైన ఉన్నట్లుయితే బయటికి రావడానికి వీలు ఉండేదని, రహదారులు కూడా నీటిలో మునిగిపోవడంతో అడుగుపెట్టడానికి భయపడుతు న్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల చుట్టూ నీరు ఉండటంతో పాములు, జరులు ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీ పూర్తిగా లోతట్టు ప్రాంతం కావడంతో నీరు మరో వారం రోజులు పాటు నిల్వ ఉండే పరిస్థితి కని పిస్తుందని చెబుతున్నారు. అప్పటివరకు ఎలా జీవించాలో అర్థం కావడం లేదని కాలనీలో నివాసం ఉంటున్న బాధిత కుటుంబాలు వాపోతున్నారు. అధికారులు చొరవ చూపి తమకు ఆదరణ కల్పించాలని కోరుచున్నారు.

జగనన్న కాలనీని చుట్టుముట్టిన వరద నీళ్లు

**చీరాల :** పర్చూరు వాగు ప్రాంతాల్లో వర్షాల కారణంగా వరద నీళ్లు చీరాల వాద పొలాలను ముంచెత్తాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రొంపేరుకు రెండు వైపుల పంట భూములు మునిగాయి. పట్టణంలోని దండు బాట వెంబడి వార్డుల్లో ఇళ్ల మధ్య నీళ్లు నిలిచిపోయి డ్రైనేజీలో నీళ్లు వరద నీటిలో కలిసి దుర్గంధం వెదజల్లుతున్నాయి. అసలే సీజనల్ జ్వరాలతో ఇబ్బందులు పడుతున్న పట్టణ ప్రజలకు వరద నీటి ముప్పు మరింత ఇబ్బందిగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల మధ్య చేరిన నీటిని మున్సిపల్ అధికారులు తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

భోజనాలు పంపిణీ చేస్తున్నా మహేంద్ర నాథ్

## వర్ష బాధితులకు అన్నదానం

**ప్రజాశక్తి - చీరాల**

అభివృద్ధితో పాటు సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటామని టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్ర నాథ్ పేర్కొన్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా స్వర్ణ రోడ్డులోని పెద కాలువ వద్ద కాపులా ఉంటున్నా యానాది కాలనీ వాసులకు ఆయన ఆదివారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా రైతులతో పాటు ప్రజలు కూడా తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నట్లు చెప్పారు. ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుని అన్నారు. అండగా ఉంటామని అన్నారు. ఆయన వెంట తెలుగు యువత అధ్యక్షుడు లావేటి శ్రీనివాస్ తేజ, వెలిది అమర్నాథ్, రవితేజ, రబ్బాని, పులి హరికృష్ణ, తెలుగుదేశం కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఇందిరా కాలనీలో రోడ్లపై నిలిచిన నీరు

## ఇందిరాకాలనీలో వర్షపు నీటితో ఇబ్బందులు

**ప్రజాశక్తి - పర్చూరు**

గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు స్థానిక ఇందిరా కాలనీ తడిచి ముద్దయింది. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక పోవడంతో నీళ్ళన్నీ రోడ్లపైనే నిలిచిపోయాయి. మురుగునీరు అంతా ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో కాలనీ వాసులు దోమలతో అల్లాడిపోతున్నారు. కాలనీలో చెత్త పేరుకుపోయి దుర్గంధం వస్తుందని కాలనీ వాసులు అంటున్నారు. కాలనీలో పంచాయతీ అధికారులు కనీసం బ్లీచింగ్ కూడ చల్లలేదని ఆరోపిస్తున్నారు. రెండేళ్ల క్రితం వర్షాకాలంలో అధికారులు నిర్లక్ష్యం చేయడం వల్ల అంటు వ్యాధులు ప్రబలి కాలనీలో ఎక్కువ మంది ప్రజలు రోగాల బారిన పడ్డారని గుర్తు చేశారు. అప్పట్లో కాలనీలో వారం రోజులు తాత్కాలిక వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాంటి దుస్థితి రాకుండ అధికారులు ముందుగానే మేల్కొని కాలనీలో డ్రైనేజీ సమస్యను మెరుగుపర్చి మురుగు ఉన్న ప్రదేశాల్లో బ్లీచింగ్ చల్లాలని కోరుతున్నారు.

## ఉన్నత పదవులు చేపట్టాలి

**ప్రజాశక్తి - వేమూరు**

జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కాపు జెఎసి యువజన కన్వీనర్ చింతల వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షమేర పరిపాలన సాగించాలని కోరారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజును అట్టహాసంగా చేయాలనుకున్న జనసేన నాయకులకు ప్రకృతి వైపరీత్యం, వరదల కారణంగా నిరుత్సాహం ఏర్పడిందని పేర్కొన్నారు. అయినప్పటికీ జనసైనికులు వరద ముంపు ప్రాంతాల్లోని ప్రజలకు చేయూత ఇవ్వాలని, పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా గొప్పగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. లంక గ్రామాల ప్రజలు వరద ముంపులో చిక్కుకోకుండా అధికారుల సూచన మేరకు సురక్షిత ప్రాంతంలకు తరలి రావాలని కోరారు.

# పటిష్టంగా పారిశుధ్య పనులు

- తాగునీరు కలుషితం కాకుండా చర్యలు
- టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

కలెక్టర్ తమీమ్ అన్సారియా

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

తుపాన్ నేపథ్యంలో జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా పురపాలక సంఘాలు, గ్రామాల్లో పారిశుధ్య ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని, తాగునీరు ఎక్కడా కలుషితం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. ఆదివారం రెవెన్యూ, పంచాయతీరాజ్, పురపాలక, విద్యుత్, ఆర్‌డబ్ల్యుఎస్, ఇరిగేషన్, వ్యవసాయ శాఖల అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో పారిశుధ్య ఏర్పాట్లు, వైద్య ఆరోగ్యం వంటి అంశాలపై ముందస్తు చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడ వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్, మున్సిపల్ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా ఎక్కడ తాగునీరు కలుషితం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలు, పురపాలక సంఘాల్లో పారిశుధ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో అవసరమైన మేరకు వైద్య శిబిరాలు నిర్వహించడంతో పాటు ఫీవర్ సర్వే చేపట్టాలని, అవసరమైన మందులను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రానున్న రెండు రోజుల్లో జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉంటూ పారిశుధ్య ఏర్పాట్లతో పాటు తాగునీరు ఇబ్బందులు లేకుండా పటిష్టమైన చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు పాల్గొన్నారు.

# 'దాచూరి' వైద్యశిబిరానికి విశేష స్పందన

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జిబిఆర్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన రెగ్యులర్ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్థానిక నెల్లూరు బస్టాండ్ సమీపంలోని టిటిడి కళ్యాణ మండపంలో ఆదివారం జరిగిన వైద్య శిబిరంలో సుమారు 1325 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జిబిఆర్ ఫౌండేషన్ సహకారం గత 9 సంవత్సరాలు ప్రతి 2 నెలలకు ఒకసారి రెగ్యులర్ మెడికల్ క్యాంపు జరుగుతున్న సంగతి తెలిసిందే. రెగ్యులర్ మెడికల్ క్యాంపులో డాక్టర్ గోపాలం శ్రీమన్నారాయణ, డాక్టర్ బి. హరిబాబు, డాక్టర్ ఎల్.జాన్ రిచర్డ్స్, డాక్టర్ సందీప్ ప్రకాశ్, డాక్టర్ జి. చైతన్య, డాక్టర్ ఎం. శరత్ , డాక్టర్ రవితేజ, డాక్టర్ ఎస్.ధీరజ్ బాబు, డాక్టర్ జై దుర్గా ప్రసాద్, డాక్టర్ కొల్లా భారతి, డాక్టర్ చాపల వంశీకష్ణ పాల్గొని వైద్య సేవలు అందించారు. మెడికల్ క్యాంపులో మొత్తం 1325 .మంది రోగులు వైద్యసేవలు పొందారు, ఓపి, టెక్నికల్, ఫార్మసీ, రిజిస్ట్రేషన్, కౌన్సిలింగ్, సర్వీస్ విభాగాలలో 130 మంది వాలంటీర్స్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా మెడికల్ క్యాంపు కన్వీనర్ మాదాల వెంకట్రావు మాట్లాడుతూ పాల్గొన్న వైద్యులు, వాలంటీర్లకు విజ్ఞాన కేంద్రం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. తరువాత మెడికల్ క్యాంపు నవంబర్ 3న జరుగుతుందని తెలియజేశారు. రెగ్యులర్ మెడికల్ క్యాంపు నిర్వహణ కోసం డాక్టర్ బి.జవహర్ 10 వేల రూపాయలు, డాక్టర్ డాకా సుబ్బారెడ్డి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

**1325 మంది రోగులకు మందులు పంపిణీ**

మెడికల్ క్యాంపులో వైద్యసేవలందిస్తున్న డాక్టర్లు

# కరాటే విజేతలకు మెడల్స్ అందజేత

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

సిద్ధార్థ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఇంటర్ స్టేట్ కరాటే పోటీల్లో పాల్గొన్న విజేతలకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. కరాటే మాస్టర్ నల్లూరి మోహన్ రావు ఆధ్వర్యంలో ఒంగోలు, మహాలక్ష్మి కళ్యాణ మండపంలో ఇంటర్ స్టేట్స్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అటువంటి వాటిని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్రీడలకు తమ వంతు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుండి సుమారు 600 మంది కరాటే విద్యార్థులు పాల్గొనడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త మండవ మురళీకష్ణ, ప్రతిభ కళాశాల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు, కరాటే స్టేట్ ఎస్ కె డి ఎఫ్ ప్రెసిడెంట్ డాక్టర్ కెఎంఎల్ శాస్త్రి, డాక్టర్ గుండవరపు రాఘవ, హర్షిణి విద్యాసంస్థల అధినేత జి.రవికుమార్, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, మండవ సుబ్బారావు, కుర్రా భాస్కర్‌రావు, నల్లూరి జయప్రకాష్ నారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దామచర్ల జనార్దన్

## వర్షపు నీరు సముద్రం పాలు

**ప్రజాశక్తి-మద్దిపాడు:**

మండల పరిధిలోని మల్లవరంలో గల గుండ్లకమ్మ డ్యాంకు వచ్చే వర్షపు నీరు సముద్రం పాలవుతుంది. గుండ్లకమ్మ జలాశయం పూర్తి సామర్థ్యం 3.859 టిఎంసీలు ఉంది. ప్రస్తుతం 1.02 టిఎంసి నీరు నిల్వ ఉంది. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు గుండ్లకమ్మ డ్యాముకు ఎగువ ప్రాంతాల నుంచి నీరు వచ్చి చేరుతుంది. గేట్లు మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంలో అధికారులు నాలుగు గేట్ల ద్వారా వర్షపు నీటిని బయటకు పంపుతున్నారు. దీంతో రైతులు వచ్చే నీరంతా సముద్రం పాలవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం 9 గేట్లు పూర్తవ్వగా ఇంకా ఆరు గేట్లు పూర్తి చేయాల్సి ఉంది. పూర్తిస్థాయిలో గేట్లు మరమ్మతుకు ఇంకా రెండు నెలల సమయం పట్టనుంది.

## సబ్‌కలెక్టర్‌గా వెంకటత్రినాగ్ బాధ్యతల స్వీకరణ

**ప్రజాశక్తి-మార్కాపురం**

మార్కాపురం సబ్‌కలెక్టర్‌గా నియమితులైన సహదీత్ వెంకటత్రినాగ్ ఆదివారం రాత్రి బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఆయన మార్కాపురంలో ప్రసిద్ధిగాంచిన శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించారు. విజయనగరం జిల్లాలో ట్రైన్ కలెక్టర్‌గా పనిచేస్తూ మార్కాపురం సబ్ కలెక్టర్‌గా ఇక్కడికి వచ్చారు.

వెంకటత్రినాగ్

## ప్రభుత్వం అనుమతులిస్తే అమలుచేస్తాం..

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి దినపత్రికలో ఆగష్టు నెల 29వ తేదిన 'తిండి లేక.. చదువు సాగక..' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రాంతీయ పర్యవేక్షణాధికారి ఏ సైమన్ విక్టర్ స్పందించారు. 2018-19 విద్యా సంవత్సరంలో మాత్రమే అప్పటి ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసిందని తెలిపారు. ఆ తర్వాత ప్రభుత్వం ఆ పథకాన్ని నిలిపివేసిందన్నారు. ఈ అంశాన్ని పలుమార్లు రాష్ట్ర అధికారులు ప్రభుత్వానికి తెలియజేసినట్లు చెప్పారు. ప్రభుత్వం అమలు చేయగానే మధ్యాహ్న భోజన పథకాన్ని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అమలు చేస్తామని తెలిపారు.

## వర్షపు నీరు పారేలా చర్యలు

**ప్రజాశక్తి-పెద్దదోర్నాల**

ప్రజాశక్తి దినపత్రికలో ఆగష్టు నెల 29న 'నాసిరకంగా బ్రిడ్జి నిర్మాణం' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి వెలిగొండ ప్రాజెక్టు డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీరు పి పురార్ధనరెడ్డి స్పందించారు. సూపర్ పాజెస్ నుండి వర్షపు నీరు వెళ్లకుండా జంగిల్ ఆపి వేయడంతో తీగలేరు కెనాల్ యొక్క కట్టలకు గండి పడి పక్కనున్న పొలాలకు వర్షపు నీరు చేరుతుందన్నారు. అలా జరగకుండా నీరు పారేలా చర్యలు తీసుకుంటామని, సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

# యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

- మెగా జాబ్‌మేళాల నిర్వహణ
- స్కిల్ హబ్స్‌లో యువతకు శిక్షణ
- జిల్లా ఉపాధి కల్పనాధికారి టి.భరద్వాజ్ వెల్లడి

ముఖాముఖి

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

జిల్లాలో యువతీయువకులకు ఉపాధి అవకాశాలు కల్పించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి టి.భరద్వాజ్ పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ఎంప్లాయిమెంట్ చేయటంతో పాటు జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గ కేంద్రాలలో మెగా, మినీ జాబ్‌మేళాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టామన్నారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ సౌజన్యంతో స్కిల్ హబ్‌లో యువతీ, యువకులకు శిక్షణ ఇస్తున్నామన్నారు. జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం ద్వారా నిరుద్యోగ యువతకు అందిస్తున్న సేవలను జిల్లా ఉపాధి కల్పనాధికారి 'ప్రజాశక్తి'కి వివరించారు.

కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్రణాళిక ప్రకారం యువతీయువకులకు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నాం. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ(డిఎస్‌డిసి) జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ(డిఆర్‌డిఎ)తో కలిసి జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం పనిచేస్తోంది. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం దృష్టి సారించటంతో అందుకు అనుగుణంగా శిక్షణా కార్యక్రమాలు రూపొందించాం.

**25 వేల మందికి రిజిస్ట్రేషన్**

జిల్లా ఉపాధి కార్యాలయంలో సుమారు 25 వేల మంది ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఇంజినీరింగ్, ఇతర డిప్లమో కోర్సులు చేసిన నిరుద్యోగ యువతీ, యువకులు ఎంప్లాయిమెంట్ చేయించుకున్నారు.

**మెగా, మినీ జాబ్ మేళాల నిర్వహణ**

జిల్లాలోని ప్రతి నియోజకవర్గ కేంద్రంలో నెలలో ఒక మెగా, 2 మినీ జాబ్ మేళాను నిర్వహిస్తున్నాం. ఆ నియోజకవర్గంలో ప్రజాప్రతినిధుల సహకారంతో జాబ్ మేళాను చేపడుతున్నాం. అర్హులైన వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. గత ఏడాది 20 జాబ్ మేళాలు నిర్వహించగా 2500 మంది హాజరు కాగా 1000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాం.

**స్కిల్ హబ్స్‌లో యువతకు శిక్షణ**

జిల్లాలో 10 స్కిల్ హబ్స్ ఉన్నాయి. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఒక స్కిల్ హబ్ ఉండగా, జిల్లా కేంద్రమైన ఒంగోలులో మూడు స్కిల్ హబ్స్ ఉన్నాయి. ఒంగోలు మంగమ్మ కళాశాల స్కిల్ కళాశాల ద్వారా శిక్షణ అందిస్తున్నాం. స్కిల్ హబ్స్‌లో కంప్యూటర్ బేసిక్స్, ట్యాలీ, జావా వంటి కంప్యూటర్ కోర్సులలో ప్రస్తుతం 455 మంది యువత శిక్షణ పొందుతున్నారు. ఎండ్లూరు మహిళా ప్రాంగణంలో మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నాం. ఒంగోలు న్యాక్ ప్రాంగణంలో నిరుద్యోగ యువతకు ఎలక్ట్రీషియన్ కోర్సులో శిక్షణ ఇస్తున్నాం.

**త్వరలో స్కిల్ సెన్సెస్ నిర్వహణ**

రాష్ట్రంలో కొత్తగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత స్కిల్ సెన్సెస్ ఇవ్వాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి జీవో ఎంఎస్ నెంబర్ 13ను ప్రభుత్వం విడుదల చేసింది. గృహాన్ని యూనిట్‌గా తీసుకొని 15 నుంచి 59 సంవత్సరాల లోపు వారిని స్కిల్ సెన్సెస్ నిర్వహించనున్నాం. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి 1-2 నెలల్లో ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది.